


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
గురువారం డిసెంబరు 21 2023
శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం - హేమంత
ఋతువుమార్గశిర మాసం - శుక్ల పక్షంతిథి:నవమి
ఉ11.36వరకువారం:గురువారం
(బృహస్పతివాసరే)నక్షత్రం:రేవతి రా12.16 వరకు
యోగం:వరీయాన్ సా4.11వరకుకరణం:కౌలువ
ఉ11.36 వరకు తదుపరి తైతుల రా10.36 వరకు
వర్జ్యం:మ12.58 - 2.29 దుర్ముహూర్తము:ఉ10.07
-10.51 మ2.30 - 3.14
అమృతకాలం:రా10.00 - 11.30
రాహుకాలం:మ1.30 - 3.00
యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 96 వైఎస్ఆర్/కడప గురువారం 21 డిసెంబర్ 2023 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 96 YSR/KADAPA Thursday,21 December 2023 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# 20 ఏళ్లుగా అవమానాలు ఎదుర్కొంటూనే ఉన్నారు:

## ధన్‌కర్‌కు మోదీ ఫోన్

ఢిల్లీ: డిసెంబర్ 20 (తరణం బ్యూరో)ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ చేశారు. ఈ విషయాన్ని ధన్‌కర్ స్వయంగా ఎక్స్ (ట్విటర్) ద్వారా వెల్లడించారు.మంగళవారం పార్లమెంట్‌లో జరిగిన ఘటన విషయంపై ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప రాష్ట్రపతిలాంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిని, అది కూడా పార్లమెంట్‌లో విపక్షాల ఎంపీలు ఇలా అవమానించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా ఆయన ఇలాంటి అవమానాలకు గురవుతున్నారని చెప్పినట్లు తెలిపారు.అయితే కొంతమంది ప్రవర్తన తన కర్తవ్యాన్ని నిర్వర్తించడకుండా అడ్డుకోలేవని ధన్‌కర్ వెల్లడించారు. ఎన్ని అవమానాలు ఎదురైనా తాను మాత్రం కట్టుబడి పని చేస్తానని తెలిపారు. తన హృదయపూర్వకంగా రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్నానని, తన మార్గాన్ని ఎవరూ మార్చబోరని పేర్కొన్నారు. ఇక ప్రధానితోపాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంపీలు తమ వ్యక్తీకరణ గౌరవంగా ప్రవర్తించాలని హితవు పలికారు.కాగా మంగళవారం సస్పెండ్ అయిన పార్లమెంట్ విపక్ష సభ్యులు సస్పెన్షన్ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ.. రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌కకర్ మిమిక్రీ చేశారు. పార్లమెంట్ మెట్ల వద్ద ఉన్న మెట్లపై కూర్చుని చైర్మెన్ జగదీప్‌ను అనుకరిస్తూ ఎగతాళి చేశారు. ఈ మిమిక్రీ చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై స్పందించిన ధన్‌కర్.. రాజ్యసభలో తనపట్ల జరిగిన సంఘటనను వ్యక్తిగత దాడిగా అభివర్ణించారు.మరోవైపు 'ఎంపీల సస్పెన్షన్' వివాదం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది.



పార్లమెంట్‌లో గతవారం చోటుచేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై ఉభయ సభల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. విపక్షాల నిరసనలతో కార్యకలాపాలు స్తంభించాయి. మరోవైపు సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నందుకు ఇప్పటి వరకు రాజ్యసభ, లోక్‌సభలోని విపక్షాలకు చెందిన 141 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. ఇక ఎంపీల సస్పెన్షన్‌పై ప్రతిపక్షాలు తమ నిరసనలను తీవ్రం చేస్తున్నాయి.

# కోవిడ్ అలర్ట్:

## కేంద్ర ఆరోగ్య శాఖ ఉన్నత స్థాయి రివ్యూ



ఢిల్లీ: డిసెంబర్ 20 (తరణం బ్యూరో)కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 341 కొత్త కేసులు నమోదు కాగా ముగ్గురు చనిపోయారు. మృతి చెందిన ముగ్గురు కేరళకు చెందిన వారే.దేశంలో ప్రస్తుతం 2311 కరోనా యాక్టివ్ కేసులున్నాయి. వీటిలో ఒక్క కేరళలోనే 2041 కరోనా యాక్టివ్ కేసులున్నాయి. కేరళ తరువాత కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి ,మహారాష్ట్రలో యాక్టివ్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. కోవిడ్ జేఎన్1 కొత్త వేరియంట్ నేపథ్యంలో రాష్ట్రాలను కేంద్రం అప్రమత్తం చేసింది. కొత్త వేరియంట్ ప్రమాదకరం కాదని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్ర ఆరోగ్యశాఖ బుధవారం(డిసెంబర్ 20) కరోనా కేసులు పెరుగుతండడంపై ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించనుంది. ఈ సమీక్ష అనంతరం ఆరోగ్య శాఖ అధికారులు కొత్త వేరియెంట్ వ్యాప్తిపై మరిన్ని వెల్లడించే అవకాశం ఉంది

# పేద విద్యార్థుల తలరాత మార్చేందుకే విదేశీ విద్యా దీవెన:



## సీఎం జగన్

అమరావతి: డిసెంబర్ 20 (తరణం బ్యూరో) జగనన్న విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం విడుదల చేశారు. అర్హులైన 390 మంది విద్యార్థులకు రూ.41.59 కోట్లను.. సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమచేశారు. వీరిలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్‌లో క్వాలిఫై అయిన 95 మందికి లబ్ధి చేకూరనుంది. అదే విధంగా 95 మందిలో తిరిగి మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది లబ్ధి పొందనున్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. చదువుకునేందుకు పేద విద్యార్థులు ఇబ్బంది పడకూడదని అన్నారు. పిల్లల చదువుల భారం తల్లిదండ్రులపై పడొద్దని తెలిపారు. పేద విద్యార్థుల చదువులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని అన్నారు. విదేశాల్లో చదవాలనుకునే పేద విద్యార్థుల కల నెరవేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు.పేద, మధ్యతరగతి, వెనుకబడిన కుటుంబాల విద్యార్థుల తలరాత మార్చేందుకే విదేశీ విద్యా దీవెన పథకమని సీఎం జగన్ పేర్కొన్నారు. విదేశీ విద్యాదీవెన కింద రాష్ట్రానికి చెందిన పలువురు విద్యార్థులు విదేశాల్లో టాప్ యూనివర్సిటీలో చదువుతున్నారని, వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే ప్రిలిమ్స్ పాసైతే లక్ష, మెయిన్స్‌కు క్వాలిఫై అయితే లక్షన్నర ఇస్తున్నామని తెలిపారు. రూ. 8 లక్షల వార్షికాదాయం ఉన్న వారందరికీ జగనన్న విదేశీ విద్యా దీవెన అందుతుందని చెప్పారు.:హౌణవష 2ింష్ట:-ూా% పొలిటికల్ అప్‌డేట్స్‌జగనన్న విదేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాల నిధులు విడుదల సందర్భంగా సీఎం వైఎస్ జగన్ కామెంట్స్.. ' అన్ని జిల్లాల నుంచి పార్టిసిపేట్ చేస్తున్న కలెక్టర్లు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, విదేశీ దీవెన పొందుతూ అక్కడ చదువుతూ వీసీల్లో పాల్గొంటున్న వారందరికీ అభినందనలు. రాష్ట్రంలో ఎవరికైనా కష్టపడి చదివితే మంచి యూనివర్సిటీల్లో సీటు వస్తే ఫీజులు ఎంతైనా మనం ఇబ్బంది పడాల్సిన పని లేదు, మన తల్లిదండ్రులకు, మనకు ఎటువంటి అప్పు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం తోడుగా ఉంటుంది, జగనన్న తోడుగా ఉంటాడన్న భరోసా ఈ కార్యక్రమం ద్వారా జరిగిస్తున్నాం.టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లోగానీ, లేదా క్యూఎస్ ర్యాకింగ్స్‌లో గానీ టాప్ 50 కాలేజీల్లో 21 ఫ్యాకల్టీలు కవర్ చేస్తూ 350 కాలేజీలు.. వీటిలో సీట్లు ఎవరికి వచ్చినా కూడా రాష్ట్రం నుంచి ఎంటైర్ ఫీజు చెల్లిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంబంధించిన వారికి రూ.కోటీ 25 లక్షల దాకా, మిగిలిన వారికి రూ.కోటి దాకా తోడుగా నిలబడే కార్యక్రమం జరుగుతోంది. 51 మందికి కొత్తగా అడ్మిషన్లు వచ్చాయి. వారికి ఈ కార్యక్రమం ద్వారా ఫీజులు రూ.9.5 కోట్లు ఇస్తున్నాంఇదొక్కటే కాకుండా విదేశాల్లో ఉన్నత విద్య కోసం ఇప్పటి దాకా చదువుతున్న 408 మంది పిల్లలకు, ఈ సీజన్ లో ఫీజులు చెల్లించాల్సిన 390 మందికి వాళ్ల ఫీజు కలుపుకుంటే రూ.41.59 కోట్లు ఇస్తున్నాం. దాదాపుగా రూ.107 కోట్లు 408 మంది పిల్లల కోసం ఈ పథకం పెట్టినప్పటి నుంచి ఖర్చు చేస్తున్నాం. ఈ పథకం ఎంత సంతృప్తినిస్తుందంటే.. ఇదొక యాస్పిరేషన్. మిమ్మల్ని చూసి మిగిలిన వాళ్లు స్ఫూర్తి పొంది, టాప్ కాలేజీలలో సీట్లు తెచ్చుకొని మీ తలరాతలు మారడానికి ఉపయోగపడాలి.ఎక్కడో ఒక చోట కెరీర్‌లో గొప్పగా ఎదిగిన తర్వాత.. ఈ తరహా సాయం రాష్ట్ర ప్రభుత్వం మీకు అందించిందో.. అది ఎక్కడో ఒక చోట మన రాష్ట్రానికి కూడా కొంత కాంట్రిబ్యూషన్ ఇవ్వగలగాలి. మంచి సీఈవోలుగా పెద్ద పేరు తెచ్చుకుంటే రాష్ట్రాన్ని గుర్తు పెట్టుకొని మన పిల్లలకు మీరు మంచి చేయాలన్నదే మా తాపత్రయం, నా కోరిక. ఈ ఫీజులు ఆశ్చర్యకరం అనిపించేలా ఉన్నాయి.

# ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో వైట్ పేపర్ విడుదల



హైదరాబాద్: డిసెంబర్ 20 (తరణం బ్యూరో)తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. 42 పేజీలతో ఉన్న బుక్‌ను సభలో ప్రవేశపెట్టారుఅనంతరం స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుంచాల్సిన బాధ్యత తమ మీద ఉందన్నారు. ప్రజలకు సహేతుకమైన పాలన అందించడం తమ బాధ్యత అని భట్టి చెప్పారు.శ్వేతపత్రం బుక్ విడుదలపై బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి హరీశ్‌రావు అభ్యంతరం చెప్పారు. అరగంట ముందు బుక్ రిలీజ్ చేసి చర్చించమంటే ఎలా అని ప్రశ్నించారు. బుక్‌లో ఉన్న అంశాలపై అవగాహన కోసం కొంత సమయం కావాలని అడిగారు.ఇదే రీతిలో ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీనజ్ ఒవైసీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ అరగంట పాటు అసెంబ్లీని వాయిదా వేసి టీ బ్రేక్ ఇచ్చారు. ☞: కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రం.. క్లిక్ చేయండిఅరగంట ముందు 40 పేజీల శ్వేతపత్రం విడుదల చేసి చర్చ ప్రారంభించడాన్ని లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి శ్రీధర్‌బాబు సమర్థించుకున్నారు. గతంలో కూడా ఇలాంటి సంప్రదాయం ఉందన్నారు. తాము కొత్తగా చేసిందేమీ లేదన్నారు. శ్వేతపత్రంపై సభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

# ప్రజాస్వామ్యం గొంతు నులిమారు:

## సోనియా గాంధీ

న్యూఢిల్లీ: డిసెంబర్ 20 (తరణం బ్యూరో)శీతాకాల సమావేశాల్లో విపక్షాలకు చెందిన 141 మంది ఎంపీల సస్పెన్షన్ వేటుపై కాంగ్రెస్ మాజీ అధినేత్రి సోనియా గాంధీ స్పందించారుఈ చర్య ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్యం గొంతు నులిమిందన్నారామె. బుధవారం ఉదయం సెంట్రల్ హాల్లో ఆమె అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమావేశం జరిగింది.పార్లమెంట్ ఘటన పరిణామాలు, తదనంతరం రెండు సభల్లో చోటు చేసుకున్న పరిణామాలపై ఈ సందర్భంగా ఆమె సభ్యులతో చర్చించారు. "సహేతుకమైన, న్యాయబద్ధమైన డిమాండ్ కోసం విపక్షాలు పోరాడుతున్నాయి. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం సభ్యుల్ని సస్పెండ్ చేసి ప్రజాస్వామ్యాన్ని గొంతు నులిమి ఖూనీ చేసింది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు" అని అన్నారామె.డిసెంబర్ 13వ తేదీన జరిగిన అసాధారణ పరిస్థితులపై హోం మంత్రి అమిత్ షా నుంచి వివరణ కోరుతూ ప్రతిపక్షాలు చేస్తున్న విజ్ఞప్తిలో కేంద్రానికి వచ్చిన అభ్యంతరం ఏంటన్నది అర్థం కావడం లేదని అన్నారామె.తెలంగాణలో విజయంపై శుభాకాంక్షలు: సోనియా"అసెంబ్లీ ఎన్నికలకు అంకితభావంతో, దృఢ సంకల్పంతో పని చేస్తున్నందుకు తెలంగాణలోని మనపార్టీ సహచరులకు అభినందనలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజలు మనకు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని నెరవేర్చేందుకు మన శక్తిమేరకు కృషి చేయాలి.



ఈ పార్లమెంట్ సెషన్‌లో తెలంగాణలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటు బిల్లు ఆమోదం పొందడం సంతోషంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో కాంగ్రెస్ పార్టీ నిబద్ధతతో పొందుపరచింది. దాని గురించి గొప్పగా చెప్పుకునే మోదీ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చడానికి తొమ్మిది సంవత్సరాల పాటు తీసుకుంది.

# కొనసాగుతోన్న సస్పెన్షన్లు..

## మరో ఇద్దరు ఎంపీల సస్పెన్షన్

దిల్లీ: డిసెంబర్ 20 (తరణం బ్యూరో)లోక్‌సభ లో డిసెంబరు 13 నాటి ఈ భద్రతా వైఫల్యం పై హోం మంత్రి ప్రకటన చేయాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.దీనిపై ఆందోళనకు దిగిన పలువురు విపక్ష సభ్యులను సస్పెండ్ చేశారు. బుధవారం మరో ఇద్దరు విపక్ష ఎంపీలపై స్పీకర్ వేటు వేశారు. ఈ సమావేశాల మొత్తానికి వారిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.సభాపతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఎంపీలు థామస్ చళికందన్, ఏఎం అరిఫ్‌పై వేటు వేశారు. ఈ శీతకాల సెషన్ మొత్తానికి వారిని సస్పెండ్ చేశారు. పార్లమెంట్ చరిత్రలో ఒక సెషన్‌లో ఇంతమందిపై వేటువేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.లోక్‌సభలో ఇప్పటికే గతవారం 13 మందిని, సోమవారం మరో 33 మందిని సస్పెండ్ చేయగా.. మంగళవారం 49మందిపై వేటు పడింది. దీంతో దిగువ సభ నుంచి సస్పెండ్ అయిన ఎంపీల సంఖ్య 97కి చేరింది. రాజ్యసభలో ఆ సంఖ్య 46గా ఉంది

# మద్యం సేవించి మోటార్ సైకిల్ నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

కడప డిసెంబర్ 20 (క్రైమ్ రిపోర్టర్) మద్యం సేవించి మోటార్ సైకిల్ నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తి కి 7 రోజుల జైలు శిక్ష, రూ 2500/- జరిమానా విధిస్తూ కడప ఫస్ట్ స్పెషల్ జె ఎస్ సీ ఎంకోర్టు తీర్పు చెప్పింది. వివరాల్లోకి వెళ్ళితే చిట్టిబోయిన హరి కృష్ణ (30) ఈ నెల 13 న మద్యం సేవించి మోటార్ సైకిల్ నడుపుతూ ట్రాఫిక్ పోలీసుల బ్రీత్ అనలైజర్ తనిఖీ లో పట్టుబడ్డాడు. దీనిపై సి ఆర్ నెంబర్. 643/2023 గా 279 ఐపీసీ, 185 యం వి యాక్ట్ సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేశారు. విచారణ లో సాక్షాధారాలతో నేరం రుజువు కావడం తో కోర్టు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సి.ఐ సీతారామి రెడ్డి తెలిపారు.

# భిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు లక్కిరెడ్డిపల్లి



లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 20 తరణం విలేఖరి లక్కిరెడ్డిపల్లిమండలంలోముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలులో భాగంగా అంగన్వాడికి వీర వేతనాలు పెంచుతామని ఎంతవరకు పెంచలేదని అందుకు అనుగుణంగా బుధవారం లక్కిరెడ్డిపల్లి లో భిక్షాటన చేసి నిరోధిక సమ్మెలో పాల్గొన్నారు సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకొని ఉంది ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ పాదయాత్రలో అంగన్వాడీలు సమస్యలు పరిశీలిస్తామన్న ముఖ్యమంత్రి జీతాలు పెంచేది లేదు అని అనడం చాలా దారుణం అన్నారు వచ్చే ఎన్నికల్లో అంగన్వాడీలు ఓట్లు అవసరమని ఇది గుర్తుంచుకోని ముఖ్యమంత్రి వేతనాలు పెంచాలనీ ఆమె డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎన్ని రోజులైనా నిరవధిక సమ్మెలు కొనసాగిస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రభావతి సెక్టార్లు శిరీష శ్రీవాణి నాగలక్ష్మి నాగవేణి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

# బెటాలియన్ లో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



సిద్ధవటం డిసెంబర్ 20(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) భాకరాపేట సమీపంలో ఉన్న ఏపియస్పీ 11 వ బెటాలియన్ లో బుధవారం 16 వ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమాండెంట్ యన్ శ్రీనివాస రావు హాజరై శాంతి కపోతాలు గాలిలో ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ కు వివిధ కంపెనీస్ నుండి మెన్ అండ్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది మొదటి రోజు 100 మీటర్ల , 800 మీటర్స్ ,క్రికెట్ లాంగ్ జంప్, షాట్ పుట్,షటిల్ ,. వాలీబాల్ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కమాండెంట్ యన్ శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత కు దోహద పడుతాయని అన్నారు క్రీడలు ఆడేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని క్రీడా కారులకు సూచించారు కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కె ప్రభు కుమార్ , అసిస్టెంట్ కమాండెంట్స్ కె వెంకట రెడ్డి, వి జయ ప్రసాద్ , వి కేశవ రెడ్డి , మరియు పి యెన్ డి ప్రసాద్ మరియు ఆరైలు, మరియు ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. .

# 80 కేజీల గంజాయి పట్టివేత..

## అడిషనల్ ఎస్పి రాజేందర్



నెల్లూరు డిసెంబర్ 20(తరణం బ్యూరో )గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు చేపడుతున్నా మని, ఇందులో భాగంగానే బూదనం టోల్ ప్లాజావద్ద 80కిలోల గంజాయితోపాటు ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని సెబ్ ఎ.ఎస్పీ రాజేందర్ పేర్కొన్నారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని జానకిరాంపేట ప్రాంతంలో ఉన్న సెబ్ కార్యాలయంలో గంజాయితోపాటు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు.గూడూరు రెండో పట్టణ పరిదిలోని జానకిరాంపేట ప్రాంతంలో ఉన్న సెబ్ కార్యాలయంలో సెట్ ఎ.ఎస్పీ రాజేందర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయితోపాటు ఐదుగురు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సెబ్ ఎ. ఎస్పీ రాజేందర్ మాట్లాడుతూ... గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐదు మంది కలిసి రెండు వాహనాల్లో నర్సీపట్నం నుండి 80కిలోల గంజాయిని కర్నాటక రాష్ట్రంలోని చెన్నపట్నంకు తరలిస్తుండగా... చిల్లకూరు మండలంలోని బూదనం టోల్ ప్లాజావద్ద తనిఖీలు చేస్తుండగా పట్టుకున్నామన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ 16లక్షల రూపాయల వరకు ఉంటుందన్నారు.గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టుకు హాజరు పరిచామనిపేర్కొన్నారు. ఎక్కడైనా గంజాయి గురించి సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలనిఆయన వివరించారు.ఈ సమావేశంలో సెబ్ సీఐ విజయకుమార్,ఎస్ఐ శేషమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫెయిర్ కు బోయన పల్లె విద్యార్థిని ఎంపిక

రాజంపేట. డిసెంబర్. 20 (తరుణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలో ని కొత్త బోయినపల్లి యస్.జె.యస్.యమ్.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ చాటారు.మంగళవారం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ నిర్వహించారు.ఈ పోటీలో నీటి అలారం ప్రాజెక్టు లో బోయిన పల్లె విద్యార్థిని మండల స్థాయిలో 8వ తరగతి కి చెందిన లోహిత కు మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయికి చేరుకుంది.మండల స్థాయిలో 7వ తరగతి కి చెందిన షమీరా గ్లోబెల్ వార్మింగ్ మరియు మొఘల్ ఎంపైర్ ఆల్బమ్ ద్వితీయ స్థానం పొందారు. 8వ తరగతి కి చెందిన షాహిదా కిపంట రక్షణ లో 3వ బహుమతి సాధించగా బయాలజీ ఉపాధ్యాయు రాలు డి.శ్రీలత ను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతీ ఆధ్వర్యంలో ప్రతిభ చాటిన బాలికలను అభినందించారు.ఇంకా ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు టి.యం.డి. షఫీ,యస్.శారదా,పి.శివయ్య,పి.జనార్దన్,దండుసుబ్బారెడ్డి,కె.వి.రమణనాయుడు,యస్.వి. రామ రాజు, యస్.అమరావతి,ఏ.శివ ప్రసాద్, యస్. ప్రభాకర్ రావు,మజ్జారి చెన్న



కేశవులు,పి.యల్. యస్.వి. ప్రసాద్ రావు,పి.డి.యం.ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్,యం.రెడ్డి బాబు,బి.శేషగిరి,దార్ల శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు సంతానం ఉన్నా దిక్కులేని స్థితిలో వృద్ధుడు

రాజంపేట.డిసెంబర్. 20 (తరణం ప్రతినిధి)నేటి ఆధునిక సమాజంలో మానవత్వం మంటగలుస్తోంది. కుటుంబ వ్యవస్థలు రోజురోజుకు దిగజారి పోతున్నాయి. వయసు మీరిన తల్లిదండ్రులను కన్నబిడ్డలే వీధిపాలు చేస్తున్నారు.బద్వేల్ మండలానికి చెందిన నన్నే సాహెబ్ కు నలుగురు సంతానం. నలుగురికీ వివాహాలై స్థిమితంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఐతే నన్నే సాహెబ్ ను ఎవరూ చేరదీయకపోవడంతో గత కొంతకాలంగా రాజంపేటలోని నూనెవారిపల్లి పరిసరాలలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తూ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గల జర్నలిస్టు బిల్డింగు వద్ద అపస్మారక స్థితిలో దైన్యంగా ఉండడం గమనించిన గుండాల పల్లెకు చెందిన కురపాటి శంకర్ గుర్తించి ఆ వృద్ధుడికి తల వెంట్రుకలు, గడ్డం తీయించి., స్నానం చేయించి కొత్త బట్టలు మార్చి సపర్యల అనంతరం స్థానిక సర్వజనాసుపత్రిలో చేర్పించారు. దిక్కు-మొక్కు లేకుండా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం చూసి అక్కడున్నవారు చలించిపోతున్నారు. ఐతే ఆ వృద్ధుడు నన్నే సాహెబ్ కుమారుడు మహబూబ్ బాషా రైల్వే కోడూరులో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. వైసిపి నాయకులు గుల్జార్ భాష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నన్నే సాహెబ్ ను పరామర్శించి ఆయన కుమారుడి వివరాలు సేకరించి రైల్వే కోడూరు జామా మసీదు మాజీ అధ్యక్షులు అయిన మస్తాన్ తో కలిసి వృద్ధుడిని తన కుమారుడి చెంతకు చేర్చేందుకు





ప్రయత్నిస్తున్నారు. కన్న బిడ్డలు కాదని వెల్లగొట్టినా గుండాలపల్లి శంకర్, గుల్జార్ భాష వంటి వ్యక్తుల ద్వారా సమాజంలో నేటికీ మానవత్వం మిగిలే ఉందని రుజువవుతోంది. ఆ వృద్ధుడి కుటుంబ సభ్యుల గుండె కరిగి ఆయనను అక్కున చేర్చుకుంటారని ఆశిద్దాం.

# మదనపల్లె లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వకపోవడం బీసీలను అవమానించడమే.

## రానున్న రోజుల్లో కుల, ప్రజా సంఘాలు ఏకమై మదనపల్లెను దిగ్బంధనం చేస్తాం. బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్.

మదనపల్లె డిసెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేకరి ) :మదనపల్లె లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వకపోవడం బీసీలను అవమానించడమేనని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అన్నారు. బుధవారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే స్పందించి అనుమతులు మంజూరు చేయడంతో పాటు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ స్థానిక వాల్మీకి సర్కిల్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం జాతీయ రహదారి పై ధర్నా చేసి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి గడిచిన ఏడు సంవత్సరాలుగా నిరీక్షణ చేస్తున్న పాలకులు గానీ అధికారులు గానీ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో 1.65 లక్షలకు పైగా బీసీ ఓటర్లు వున్నారని గుర్తు చేశారు. కాగా ఇదే పట్టణం లో బలిజ సామాజిక వర్గానికి చెందిన రెండు విగ్రహాలు ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం సంతోషం గా వున్నా, పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి అదే విధంగా ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని నిలదీశారు. ఈ విషయం పై రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వున్న కుల, ప్రజా సంఘాలను ఏకం చేసుకొని మదనపల్లెను దిగ్బంధనం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మదనపల్లి పట్టణం రామారావు కాలనీ 102 సర్వే నెంబర్ లో బాధితులను బెదిరిస్తూ, దండ యాత్ర చేస్తున్నారని, రెగడ పల్లి గ్రామానికి చెందిన రైతుల





భూములను లాక్కొనే ప్రయత్నం ప్రభుత్వ అధికారులు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడానికి మహిళలను వదలకుండా వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కబ్జాదారుల ఆగడాలను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తూ మహాత్మా పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయిస్తూ, అనుమతులు ఇవ్వాలని ఆర్డీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు సి రామ లింగయ్య, వై వి శేఖర్ నాయుడు, నాగినేని గోవిందు, మక్కినేని వేణుగోపాల్, ఏ రెడ్డప్ప, బండి రామచంద్ర, కమ్మలూరి అమానుల్లా, రామకృష్ణ, బాలసుబ్రమణ్యం, గుంపు వెంకటేష్,గాదం నారాయణస్వామి, శ్రీనివాసులు, లక్ష్మన్న, రాజగోపాల్, రమణ, సూరి, హరీష్, విజయ్ కుమార్, కరామత్ లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు శుభవార్త చెప్పిన సి.యం.

## అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రీజనల్ కోఆర్డినేటర్ చెర్లోపల్లి రెడ్డప్ప.

మదనపల్లి డిసెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డప్ప తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కి వైయస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం తరపున అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రీజనల్ కోఆర్డినేటర్ చెర్లోపల్లి రెడ్డప్పప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.బుధవారం అయన మాట్లాడుతూ 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని స్కీమ్ ల్లో ఇకపై నుంచి 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని వివరించారు. ఈ ఉత్తర్వులు ద్వారా వ్యవసాయ భూముల పంపిణీ, ఇళ్ల స్థలాలు కేటాయింపు, గృహ నిర్మాణం, ఆశ్రయ కల్పన, వృత్తి, వ్యాపారం, వినోదం, ఉత్పత్తి కేంద్రాలు ఇతర సంస్థల ఏర్పాటు లో రిజర్వేషన్లు తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, లోకసభ ప్యానెల్ స్పీకర్, రాజంపేట లోక్ సభ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కి కృతజ్ఞతలు చెప్పారు.

# అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ వారికి అండగా ఉంటాం.

## చిట్వేలి మండలం జనసేన పార్టీ

చిట్వేలి డిసెంబర్ 20(తరణం విలేకరి ): రాష్ట్ర వ్యాప్తంగా గత తొమ్మిది రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ వారు చేపడుతున్న రిలే నిరసన దీక్షకు మద్దతుగా బుధవారం జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసేన పార్టీ చిట్వేలి మండల నాయకులు మాదాసు నరసింహ అధ్వర్యంలో అంగన్వాడి అక్క చెల్లెళ్లు కు వారు చేపడుతున్న నిరసనలో పాల్గొని తమ మద్దతు తెలియచేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ తాలూకా న్యాయమైన కోర్కెలకు తమ మద్దతు తెలిపి వెంటనే వారికి రావాల్సిన బకాయిలను తీర్చాలని, ప్రస్తుత ముఖ్యమంత్రి గతంలో తాను ప్రతిపక్ష నేతగా ఉండగా ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లు ఏదైతే గౌరవ వేతనంగా 26 వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఆ యొక్క హామీని నెరవేర్చాలని గతంలో కూడా తెలంగాణ కంటే ఎక్కువ వేతనం మీకు పెంచుతామని చెప్పి మీరు పాదయాత్రలో ఇచ్చిన



హామీలను విస్మరించి మాట తప్పారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, షేక్ రియాజ్ కంచర్ల సుధీర్ రెడ్డి, మాదాసు శివ, పగడాల శివసుభాష్ చంద్రబోస్,, పసల శివ పురం గోపాల్, ఆనందల తేజ, కదుమురి సుబ్రమణ్యం,నీలి కృష్ణ, దండుదినేష్,హేమంత్ రెడ్డి, మౌలానా తదితరుల పాల్గొన్నారు.

21.12_Thur-Tharanam 1-8.qxd 12/20/2023 8:24 PM Page 3



# పొదలకూరులో సిమెంట్ రోడ్లు, 33/11 కెవి విద్యుత్ లైన్ మార్పు పనులకు శంకుస్థాపన..

### నూతన ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన.. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి





నెల్లూరు డిసెంబర్ 20(తరణం బ్యూరో )పొదలకూరు చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా 2019 నుంచి ఇప్పటివరకు తన హయాంలో రూ 38 కోట్ల విలువైన అభివృద్ధి పనులను చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పొదలకూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. పొదలకూరులో రూ. 30 లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ 80 లక్షల తో 33/11 కెవి విద్యుత్ లైన్ మార్పు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నూతన ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. జనవరి నుంచి చెప్పిన మాట ప్రకారం 3000 రూపాయలు పింఛన్లు, నాలుగో విడత వైయస్సార్ ఆసరా, చేయూత పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచి నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందిస్తున్నట్లు చెప్పారు. మనదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు జరగడంలేదని, పేదలకు మంచి చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. అలాగే ప్రజలకు అవసరమైన సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, సాగు, తాగునీటి సౌకర్యం కల్పించామని, మట్టి రోడ్డు లేకుండా పూర్తిగా సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కార మార్గం చూపించామన్నారు. పొదలకూరు పట్టణంలో తనకంటే ముందు అనేకమంది శాసనసభ్యులుగా పని చేశారని, వారందరి కంటే కూడా అధికంగా తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఏం కావాలో అన్ని అడిగి మరీ చేస్తున్నామని, సుదీర్ఘకాలంగా విద్యుత్ లైన్లతో పొదలకూరు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇల్లు నిర్మించుకోవాలన్నా విద్యుత్ లైన్లు అడ్డుగా ఉన్నాయని, లైను మార్చుకోవాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని అని, ఈ డబ్బులను పొదలకూరు పంచాయతీ భరించే పరిస్థితి లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యుత్ లైన్ల మార్పిడికి 80 లక్షలు మంజూరు చేయించి పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అలాగే పొదలకూరుకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నూతన పైపులైన్లు నిర్మిస్తున్నామని చెప్పారు. పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చమని, ఏ ఒక్క సమస్య పెండింగ్లో లేకుండా ప్రజలు కోరుకున్న అన్ని పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధికి పెద్దపెట వేస్తూ జన రంజక పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ కూడా జరిగిన సంక్షేమం, అభివృద్ధి పనులపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని, గతానికి ఇప్పటికీ తేడా గమనించాలని ఆయన సూచించారు. మీ కుటుంబంలో మంచి జరిగితే నన్ను ఆశీర్వదించండి అని అడిగిన ఏకైక ముఖ్యమంత్రి కూడా జగన్మోహన్ రెడ్డి అని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆశీస్సులను ముఖ్యమంత్రికి అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తొలుత పొదలకూరు సెంటర్లో ఏర్పాటు చేస్తున్న తన తండ్రి విగ్రహాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం పొదలకూరులో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్లకార్డులతో నిర్వహించిన మోటార్ బైక్ ల ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తెనాలి నిర్మలమ్మ, విద్యుత్ శాఖ ఎస్ ఈ విజయన్, ఎంపీడీవో నగేష్ కుమారి, తాసిల్దార్ వీర వసంత కుమార్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమలాపురంలో 9 వ రోజు అంగన్వాడీ రిలే నిరాహార దీక్షలు.

### అంగన్వాడీల బిక్ష టన



కమలాపురం, డిసెంబర్ 20(తరణం విలేకరి)కమలాపురంలో అంగన్వాడిల సమ్మె తొమ్మిదవ రోజుకు చేరుకుంది,ప్రతిరోజూ వివిధ పద్ధతులతో నిరసన తెలుపుతున్న అంగన్వాడిలు నేడు దీక్షా శిభిరంవద్ద నుంచి స్థానిక రోడ్లపై వెళుతున్న ఆర్టీసీ బస్సులను, ఆటోలను,ద్విచక్ర వాహనాలన ఆపి అందులో వెళుతున్న ప్రయాణికులను ప్రజలను బిక్షాటనచేసి ప్రభుత్వ మొండి వైఖరిని,తమ నిస్సహాయత వ్యక్తం చేశారు.బిక్షటనలో పాల్గొన్న అంగన్వాడిలు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న సీపీఐ రాష్ట్రకార్యదర్శి ఈశ్వరయ్య ,ఎ.ఐ.టి. యు.సి.నాయకులు చంద్ర ,సి.ఐ.టీ.యు. శ్రీనివాసరెడ్డి లు మాట్లాడుతూ అంగన్వాడీ ల న్యాయమైన కోర్కెలు వెంటనే పరిష్కరించా లని ప్రభుత్వాన్ని సి.ఐ.టి.యు. నాయకులు, నాయకురాళ్లు డిమాండ్ చేశారు.

# సమస్య ఉంటే చెప్పండి.. పరిష్కరిస్తాం

### - ఎమ్మెల్యే వాసుపల్లి పర్యటన
### హారతులిచ్చి స్వాగతం పలికిన మహిళలు



(విశాఖపట్నం.డిసెంబర్20, తరణం ప్రతినిధి)క్షేత్ర పర్యటనలో భాగంగా 29వ వార్డులో బుధవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పర్యటించారు.ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఏదైనా సమస్య ఉంటే చెప్పండి పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చారు.దండు బజార్, భుజంగరావుపేట, రామజోగిపేట ఆయా ప్రాంతాలలో ప్రజల నుండి నేరుగా సమస్యలు సానుకూలంగా విన్నారు. పాడైన రోడ్లు,కాలువలు, డ్రైనేజీలు,పెన్షన్ సమస్యలు, ప్రభుత్వ ఇళ్ళ కేటాయింపు తదితర సమస్యలు పై ప్రజలు ఎమ్మెల్యేకి గోడు విన్నవించుకున్నారు.అంగన్వాడి టీచర్ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులమని పథకాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే తమ జీతాలు పెంచాలంటూ ఎమ్మెల్యే ని కోరారు. ఆమె ప్రశ్నకు వాసుపల్లి బదులిస్తూ 7000 గా ఉన్న జీతాన్ని 11,500 జగనన్న పెంచారని గుర్తు చేశారు.తప్పకుండా మీ సమస్యలు జగనన్న దృష్టికి తీసుకువెళ్తామన్నారు,ఇంటింటా సమస్యలు పరిష్కరించేందుకు నేరుగా ప్రజల నుండి స్పందన తెలుసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని,దానికి అవసరమైన అభివృద్ధి సంక్షేమ ఫలాలు లతో పాటు ప్రజల సమస్యలు తీర్చడం కూడా తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు,వైసీపీ నాయకులు,జే సి ఎస్ సభ్యులు,వైస్సార్సీపీ సీనియర్ కార్యకర్తలు,జీవీఎంసీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జనవరి నాటికి నూతన భవనాలు అందుబాటులోకి తెస్తాం..

### ఎమ్మెల్యే వరప్రసాద్ రావు
### ఎమ్మెల్సీ మెరిగా మురళీధర్



నెల్లూరు డిసెంబర్ 20(తరణం బ్యూరో )ప్రాంతీయ ఆసుపత్రిలో నూతన భవన నిర్మాణాలు వచ్చే ఏడాది జనవరి 15 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని,రోగులకు అవసరమైన అన్నీ వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు తెలిపారు.గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆయన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. నూతన భవన నిర్మాణాలపై సంబంధిత అధికారులతో వారు చర్చించారు. ఆక్సిన్ ప్లాంట్ మరమ్మత్తుల్లో ఉందని,రెండు రోజుల్లోగా మరమ్మత్తులు చేయిస్తామని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,కమిటీ సభ్యులు కొండారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ తాళమ్మ అమ్మవారికి ప్రహారీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన..

### ఎమ్మెల్యే వరప్రసాద్ రావు



నెల్లూరు డిసెంబర్ 20తరణం బ్యూరో )తాళమ్మ అమ్మవారి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి తన వంతు చేయూత అందించామని,భవిష్యత్తులో కూడా సహకారం ఉ ంటుందని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు తెలిపారు.గూడూరు పట్టణ శివారు ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ తాళమ్మ అమ్మవారి ఆలయంలో ప్రహరీ గోడ నిర్మాణానికి ఆయన శంకుస్దాపన చేశారు.గూడూరు పట్టణ శివారు ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ తాళమ్మ అమ్మవారి ఆలయంలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్దాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు ,తదితరులు టెంకాయి కొట్టి భూమిపూజ చేశారు. ఆలయాన్ని ఆయన పరిశీలించారు.ప్రహరీ నిర్మాణానికి లక్ష రూపాయలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ..గౌడ వనభోజనంకు హాజరైనప్పుడు ప్రహరీ గోడ లేకపోవడాన్ని గుర్తించానన్నారు. నిధుల కొరత కారణంగా నిర్మాణం చేపట్టలేదని కమిటీ ప్రతినిధులు చెప్పగా..తనవంతుగా లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో 50వేల రూపాయలు కూడా ఇచ్చామని, మొత్తంగా లక్షా 50వేలు అందజేశామని పేర్కొన్నారు.ఆలయాభివృద్ధి కి తనవంతు చేయూత అందిస్తానని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.

# అంగన్వాడిల సమ్మె కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మద్దతు.



కమలాపురం, డిసెంబర్ 20(తరణం విలేఖరి)కమలాపురంలో అంగన్వాడిల సమ్మె తొమ్మిదవ రోజుకు చేరుకుంది,ప్రతిరోజూ వివిధ పద్దతులతో నిరసన తెలుపుతున్న అంగన్వాడిలు నేడు దీక్షా శిభిరం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యధర్నాలో పాల్గొని రిలే నిరాహార దీక్షలకుమద్దతు పలికారు.అంగన్వాడిలు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న సీపీఐ రాష్ట్రకార్యదర్శి ఈశ్వరయ్య ,ఎ.ఐ.టి. యు.సి.నాయకులు చంద్ర ,సి.ఐ.టీ.యు. శ్రీనివాసరెడ్డి లు మాట్లాడుతూ అంగన్వాడీ ల న్యాయమైన కోర్కెలు వెంటనే పరిష్కరించా లని ప్రభుత్వాన్ని సి.ఐ.టి.యు. నాయకులు, నాయకురాళ్లు డిమాండ్ చేశారు. పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

### టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య



సిద్ధవటం డిసెంబర్ 20( తరణం విలేఖరి) అంగన్వాడీఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఒంటిమిట్ట టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకటనరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రమైన సిద్ధవటం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైనడిమాండ్ల కోసం ధర్నా చేస్తూ ఉంటే వారి సమస్యలు పరిష్కరించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు ప్రతిపక్ష హోదాలో ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వారికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందారని అన్నారు అంగన్వాడి పాఠశాలల తాళాలు పగలగొట్టడం పంచాయతీరాజ్ వ్యవస్థను అంగన్వాడి స్థానంలో పంపడానికి ప్రయత్నిస్తుందని ఆయన ధ్వజమెత్తారు వైసీపీ ప్రభుత్వ మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని రాబోయేది తెలుగుదేశం పార్టీని అని జోష్యం చెప్పారు

# అంగనవాడి సత్తా చూపిస్తాం...



నెల్లూరు డిసెంబర్ 20(తరణం బ్యూరో )అంగన్ వాడీలకు వేతనం 26వేల రూపాయల వంతున ఇవ్వాలని,మిగతా సమస్యలు వెంటనే పరిష్కరించాలని అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు హెప్సిబా తదితరులు డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంతంలో అంగన్ వాడీలు చేపట్టిన సమ్మె -తొమ్మిదోం రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రజలకు ముఖ్యమంత్రి అందిస్తున్న సేవలు ప్రశంసనీయం

## -వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు అహ్మద్ భాషా సాజన్.




కడప, చిన్న చౌక్, డిసెంబరు -20-(తరణం విలేఖరి)-కడపనగరంలోని జిల్లాపరిషత్ కార్యాలయం దగ్గరఉన్న ప్రేమాలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం శుభసందర్భంగా వైయస్ఆర్ సిపి వికలాంగులవిభాగం జిల్లాఅధ్యక్షుడు ఎస్ అహ్మద్ భాషా (సాజన్) ఆధ్వర్యంలో నిరాశ్రయులమధ్య కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి వికలాంగుల జిల్లాఅధ్యక్షుడు ఎస్ అహ్మద్ బాషా సాజన్ మాట్లాడుతూ నవరత్నాల అధినేతగా దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను మన ఆంధ్రప్రజలకు అందిస్తూ, ప్రజాసంక్షేమ కార్యక్రమాలే కాకుండా అన్నివిధాలుగా సేవలందిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్న గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సేవలు ప్రశంసనీయమన్నారు. అనంతరం జిల్లాఅధ్యక్షుడుగా అహ్మద్ బాషా సాజన్ సేవలను అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం మేనేజర్ వి శ్రీనివాసులు రెడ్డి, వైసిపి యువ నాయకులు నూర్ భాషా, సమీర్, ఖాసిం, అబ్బాస్, కలీంభాష, వై ఎస్ ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల దినోత్సవం



(విశాఖపట్నం.డిసెంబర్20, తరణం ప్రతినిధి)డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో జిల్లాస్థాయి వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది."ఈ కామర్స్ మరియు డిజిటల్ వర్తకం యుగములో వినియోగదారుల రక్షణ" అనే అంశంపై పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థుల యొక్క పేర్లను జిల్లా పౌర సరఫరా అధికారికి పంపించడం జరిగింది. ఈ పోటీలలో బహుమతి పొందిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి మురళీధర్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధిపతి మరియు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# యువగలం ముగింపు సభకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు



సిద్ధవటం డిసెంబర్ 20 (తరణం విలేఖరి ) నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో జరుగుతున్న యువగళం ముగింపు బహిరంగ సభకు సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి రాజంపేట నేత గన్నే సబ్బనరసయ్య నాయుడు ఒంటిమిట్ట మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజలందరికీ గంగమ్మ తల్లి ఆశీస్సులునిండుగా కలగాలి



లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 20 తరణం విలేఖరిగంగమ్మ తల్లిని నెల్లూరు బ్రేక్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్ దంపతులు. లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగానాధ బాబు, ఎస్సై విష్ణువర్ధన్, గంగమ్మ తల్లినిదర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అందరికీ ఆ తల్లి దీవెనలు నిండుగా ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ వై. విజయ భాస్కర్, కృష్ణ, మద్దుల రామచంద్రయ్య, దేవదాసు, మొదలగు వారు పాల్గొన్నారు.ఆలయ పూజారి, శేఖర్ అతిథులకు తీర్థప్రసాదాలు అందించి. పూలమాలలతో సత్కరించి సన్మానించారు.

# జిందాల్ కంపెనీ తో వైజాగ్ స్టీల్ ప్లాంటు ఎం ఓ యు చేసుకున్నట్టు వస్తున్న వార్త

## వెంటనే ఒప్పందం రద్దు చేసుకోవాలి..!
## ఐ ఐ బి ఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త ధర్మాల వ్యాసశర్మ.



కడప డిసెంబర్ 20 (తరణం విలేకరి)32 మంది త్యాగలతో, వచ్చిన స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరంచెయ్యడం చాలా అన్యాయం.100 ఎకరాలకు పైగా స్టీల్ ప్లాంటు కి భూమి ఇచ్చిన కుటుంబం లో వచ్చిన నిర్వాసితులో ఒకడినైన నేను చాలాబాధపడుతున్నాను. ప్లాంటు లో ఉన్న అన్ని కార్మిక సంఘాలు చేస్తున్నపోరాటం1035 రోజులకు పైగా కూర్మన్నపాలెం లో దీక్షా శిబిరంలోనిరసన దీక్షలుఫలితంగా ఇంతవరకు ఆగినా ఇప్పుడు ఇటువంటి దుర్మార్గపు పనికి కేంద్ర ప్రభుత్వంపూనుకోవడంచాలాదురదృష్టకరం ప్లాంట్ పరిస్థితి గురుంచి అవినీతి అధికారులను ప్లాంటు పరిస్థితి గురుంచి నిలదీసినందుకు పట్టా రామ అప్పారావు అనే కార్మిక నాయకుడిని అన్యాయం గా విధుల నుంచి తొలగించి అనేక కష్టాలకు గురి చేశారు.ఇప్పటికయినా కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉత్తరాంధ్ర వాసుల గుండె చప్పుడైన వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేయకుండా.అన్ని పార్టీ నాయకులు,రాజకీయాలకు సంబంధం లేకుండాచిత్త శుద్ధి తో ఒకే తాటి పై వచ్చి ఈ దుర్మార్గపు చర్యను విరమించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి కృషి.

## ముస్లిం మైనారిటీ లకు ఎప్పుడు అండగా ఉంటాం.
## మైనార్టీస్ రైట్స్ సేవా సమితి పట్టణ అధ్యక్షులు సమీర్.



మదనపల్లె డిసెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మైనార్టీస్ రైట్స్ సేవా సమితి ద్వారా మదనపల్లి పట్టణ అధ్యక్షులుగా సుపరి చితుడైన సమీర్ అనేక కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందారు. మైనార్టీల హక్కుల సాధన కోసం వారి శ్రేయస్సు కోసం, పేద మైనార్టీ లకు అండగా నిలవడం లో దాతృత్వాన్ని చాటు కున్నారు. మైనారిటీస్ రైట్స్ సేవా సంస్థ అనేక కార్య క్రమాలను చేపట్టి మైనార్టీ పేదలకు అండగా నిలిచిన విషయం విధితమే. ఇందులో ముఖ్యం గా ఆర్థికంగా వెనుకబడ్డ నిరుపేద మైనార్టీ కుటుంబాలను గుర్తించి వారి కుటుంబాల్లో ఆడపిల్లలు వివాహాలకు అండగా నిలిచి వివాహం జరిపించడంతోపాటు ఆర్థికంగా ఆదుకున్న ఘనత ను సొంతం చేసుకున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం నుంచి పేద మైనారిటీ కుటుంబాలకు అందే సంక్షేమ పథకాలను వారికి అందించడంలో సహాయ సహకారాలు అందించి అండగా నిలచారు. వన భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేసి జాతి అభ్యున్నతికి ఐక్యతకు దోహదపడ్డారు. పేద ముస్లిం మైనార్టీ లపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లడం లో అగ్ర బాగాన నిలచారు. అంతే కాకుండా కుల మతాలకు అతీతంగా జరిగే కార్యక్రమాల్లో పాలు పంచుకొని మత సామ రస్యానికి పెద్దపీట వేశారు. మదనపల్లి జిల్లా సాధన కోసం గల మెత్తి అనేక కార్యక్రమాల్లో పాలు పంచు కొన్నారు. ఇదే స్ఫూర్తి తో కాంగ్రెస్ పార్టీ లో చేరి పార్టీ ని అభివృద్ధి చేయడానికి నడుం కట్టారు. పార్టీ పెద్దలు, ఇంచార్జి ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాము లవుతూ పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళడానికి కృషి చేస్తానని సమీర్ పేర్కొన్నారు.

# డిజిటల్ విద్యా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధనకు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత.
## నేడు విద్యార్థులకు ట్యాబుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం.
## జిల్లా విద్యాశాఖ అధికారి, ఎద్దుల రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి




కడప డిసెంబర్ 20 (తరణం విలేకరి)డిజిటల్ విద్యా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నది అని జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి లు పేర్కొన్నారు...బుధవారం కడప నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సభా భవనం నందు జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు కంప్యూటర్ ఆపరేటర్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, మండల్ లెవెల్ అకౌంటెంట్లు, సిఆర్ పి లుకు విద్యాశాఖ కార్యక్రమాల పైన ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు గతంలో ఎవరు చేయని విధంగా డిజిటల్ విద్యా విధానం ద్వారా బోధన అభ్యసన జరుగుతుందని గుర్తు చేశారు.. విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబులు అదే విధంగా తరగతి గదిలో బోధించడానికి ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీ లు ద్వారా బోధనా అభ్యసన జరుగుతుంది అని పేర్కొన్నారు...పాఠశాలకు మౌలిక వసతులకల్పన లో భాగంగా మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా మూడు దశలలో పది రకాల పనుల ద్వారా త్రాగునీరు, టాయిలెట్స్ ప్రహరీ గోడ, గ్రీనరీ, వంటి వసతులను అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలకు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడం చేయడం జరిగిందని పేర్కొన్నారు...విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు 9 రకాల(బుక్స్, యూనిఫాము, షూస్) వంటి వాటి వస్తువులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు... జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు రాగి జావా, చిక్కి, ఈ జి జిపౌష్టిక ఆహారం అందించడం అందించడం జరుగుతుందన్నారు.. అమ్మఒడి ద్వారా ఆర్థికంగా తల్లిదండ్రులు విద్యార్థులందరూ చదివించేందుకు అర్హత గల ప్రతి తల్లికి అందించడం జరుగుతుందన్నారు...డిసెంబర్ 21న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు..అనంతరం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేయవలసిన పనులను క్లుప్తంగా వివరించడం జరిగింది.మండల వనరుల కేంద్ర సిబ్బంది అందరూ సమన్వయంతో జిల్లా కార్యాలయం నుంచి వచ్చిన పనులను వెనువెంటనే పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది...ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, జిల్లా విద్యాశాఖ సెక్టార్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం చెక్కు పంపిణీ..

## జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ
## కలెక్టర్ హరి నారాయణన్
## ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి
## మేయర్ స్రవంతి..




నెల్లూరు డిసెంబర్20(తరణం బ్యూరో )విదేశాలలో చదువుకోవాలని కలలుగనే విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యా దీవెనతో పేరు పొందిన యూనివర్సిటీలో చదువుకునే అవకాశం కలిగిందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న విదేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం పథకాలను బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కివారి ఖాతాల్లో జమ చేశారు.నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి ,జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి,పాల్గొని మెగా చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మీడియాతో మాట్లాడుతూ.. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం వల్ల ఎంతోమందికి విదేశాల్లో గొప్ప యూనివర్సిటీలలో చదువుకునే అవకాశం కలిగిందని అన్నారు. ముఖ్యమంత్రి అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. మంచి చదువుతో ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు మన ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. జిల్లాలో 20 మందికి జగనన్న విద్యా దీవెన పథకం కింద రెండు కోట్ల 5 లక్షల రూపాయలు సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం కింద ఐదుగురికి 5 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి వారి ఖాతాలో జమ చేశారని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ..ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈబీసీ విద్యార్థులలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష పాస్ అయిన వారికి ప్రోత్సాహంగా లక్ష రూపాయలు ప్రభుత్వం అందజేస్తున్నదని ,మెయిన్స్ పాస్ అయిన వారికి అదనంగా మరో 50 వేల రూపాయలు అందజేసి ముఖ్యమంత్రి తోడ్పాటునందిస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం సివిల్ సర్వీసెస్ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు మేలు కలిగేలా అరకొరగా అమలు చేస్తే జగనన్న ప్రభుత్వం అర్హులైన ప్రతి అభ్యర్థికి లబ్ది చేకూరుస్తుంది అన్నారు. రాష్ట్రానికి చెందివిదేశాల్లో విద్యనభ్యసిస్తున్న అర్హులైన 390 మందికి 41.60 కోట్లు, సివిల్ సర్వీస్ పరీక్ష ప్రిలిమినరీలో ఉత్తీర్ణత సాధించిన 95 మంది తో పాటు మెయిన్స్లో ఉత్తీర్ణస్ సాధించిన 11 మందికి ప్రోత్సాహంగా కోటి 50 లక్షలు ముఖ్యమంత్రి వారి ఖాతాలలో జమ చేశారుఅన్నారు. ఇతర దేశాలలో పేరు పొందిన 50 యూనివర్సిటీలలో ప్రవేశం పొందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు కోటి 25 లక్షల వరకు, ఇతర విద్యార్థులకు కోటి రూపాయలు వరకు , ప్రభుత్వం చెల్లిస్తున్నది అన్నారు. విమాన ప్రయాణం , వీసా ఖర్చులను ప్రభుత్వమే రియంబర్స్ చేస్తుందన్నారు.మేయర్ పి స్రవంతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్న.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమేష్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వెంకట, గిరిజన సంక్షేమ అధికారి పరిమళ తదితర అధికారు

# 5వ తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

## సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ వినోద్ సాదా వెల్లడి

నిర్మల్ డిసెంబర్ 20(తరణం బ్యూరో) తెలంగాణ రాష్ట్రసాంఘిక సంక్షేమ గురుకుల తో పాటు గిరిజన , వెనుకబడిన సాదారణ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఇచ్చోడ ప్రిన్సిపాల్ వినోద్ సౌదా ఒక ప్రకటనలో తెలిపారు పాఠశాలలో చేర్చుకోవడానికి 2024 ,2025 గాను తెలంగాణ వ్యాప్తంగాఖాళీల ఉన్నాయని అన్నారు అయితే విద్యార్థులు 4వ తరగతి చదువుతున్న వాళ్లు మాత్రమే అర్హులని అన్నారు గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం 1,50,000 లోపు పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల లోపు ఆదాయం ఉండాలని తెలిపారు 2024 ఫిబ్రవరి 11న నిర్వహించే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు 100 రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు దీనికోసం మీకు దగ్గరలో గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కళాశాలను సందర్శించి వివరాలను తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ వినోద్ సౌదా వివరించారు ఈ



అవకాశాన్ని సంబంధిత విద్యార్థులు పేరెంట్స్ వినియోగించుకోవాలని వినోద్ సౌదా కోరుతున్నారు

# ప్రజా పోరాటాల ద్వారా పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలి

## కమ్యూనిస్టు కో ఆర్డినేషన్, కేంద్ర కమిటీ సమావేశంలో సిసిసి జాతీయ కన్వీనర్, యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను నిర్వీర్యం చేసి రాచరిక మనువాద వ్యవస్థ ను తీసుకురావాలని బిజెపి తహ తహలాడుతు యావత్ ప్రజాస్వామిక స్వతంత్ర వ్యవస్థలను దెబ్బ కొట్టుతున్న తీరే పార్లమెంటు లో 141 మంది పార్లమెంటు సభ్యుల బహిష్కరణ అని పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను విద్వంసం చేస్తున్న బిజెపి ని దాని బలపరుస్తున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ(సిసిసి) జాతీయ కన్వీనర్ కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపు నిచ్చారు.డిసెంబర్ 18 నుండి 20 వరకు చెన్నై లో జరిగిన యంసిపిఐ(యు), ఆర్ యంపిఐ ల కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ మూడు రోజుల కేంద్ర కమిటీ సమావేశం కామ్రేడ్సు గంగాదరన్, ఈ జార్జ్ ల అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి 15 రాష్ట్రాల నుంచి 55 మంది కేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో చేసిన నిర్ణయాలను కామ్రేడ్ అశోక్ ఓంకార్ వివరిస్తూ రోజు రోజుకు దేశ రాజ్యాంగంను రద్దు చేసి దేశంలో మనువాద రాజ్యాంగం ను తీసుకువచ్చి కార్పోరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపదను అప్పనంగా దోచి పెట్టుటకు నియంతృత్వ చట్టాలను రూపొందించి ప్రజాస్వామిక గొంతులను నిర్దాక్షిణ్యంగా అణిచి వేస్తున్న బిజెపి దాని వెనకాల ఉండి ఆడిస్తున్న ఆర్ యస్ యస్ భారత రాజ్యాంగంను కాల్చటంమే కాకుండా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన మహాత్మా గాంధీని హత్య చేసిన నాదురాం గాడ్సే ను పూజిస్తూ దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని శక్తులు ఈ రోజు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకంగా ప్రజల్లో మత మూడ విశ్వాసంను పాదు గొలపుతూ అశాస్త్రీయమైన చట్టాలు రూపొందిస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను ఎండగడుతూ గాందీ వర్ధంతి అయిన జనవరి 30 వ తేదీన న పెద్ద ఎత్తున ప్రజా చైతన్య సభలు జరుపాలని ఫిబ్రవరి, మార్చి మాసాలలో ప్రజాస్వామ్యం పరిరక్షణ, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం బిజెపి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కార్పోరేట్ ఆర్థిక విధానాలను




రద్దు చేయాలని, బిజెపి ని ఓడించాలని భారత దేశంను రక్షించాలని గ్రామ స్థాయి నుంచి జాతీయ స్తాయి వరకు పెద్ద ఎత్తున సభలు, ర్యాలీలు జరుపాలని సమావేశం నిర్ణయించింది అని,దేశంలో కమ్యూనిస్టు సామాజిక శక్తులను ఐక్యం చేయకుండా ఉండటం కారణంగా బహుజన వామపక్ష శక్తుల అనైక్యత విభజించి పాలించే విధానంతో బిజెపి దేశ వినాశనానికి విధానాలు రూపొందిస్తున్న తీరును అన్ని వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు గుర్తించాలని ఆ లోపాన్ని కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ గుర్తించింది, దేశంలో అన్ని కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తుల ఐక్యతకు పిలుపు నిలుస్తున్నది.బిజెపి బలపడటానికి కారణం అయిన నిరుద్యోగం, నూతన్ ఆర్థిక విధానాలు, నల్ల చట్టాలను రద్దు చేసి ప్రజా విశ్వాసంను పొందే విధంగా ఇండియా కూటమి ప్రజల ముందు హామీ ఇవ్వాలని ఆ వైపు హామీ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ఈ సమావేశం నిర్ణయించింది అని అశోక్ ఓంకార్ ప్రకటించారు. ఈ సమావేశంలో ఆర్ యంపిఐ జాతీయ కార్యదర్శి సిసిసి కన్వీనర్ మంగత్ రాం పాస్ల, పోలిట్బ్యూరో సభ్యులు గాదగోని రవి, వల్లెపు ఉపేందర్ రెడ్డి, కాటం నాగభూషణం, అనుభవ్ దాస్ శాస్త్రీ, కుమార్, మహేందర్ నేహ, చంద్ర మోహన్ ప్రసాద్, ఈ జార్జ్, హరీ హరణ్, రాజేంద్ర ప్రజా, మహిపాల్, జైపాల్ సింగ్, వనం సుదాకర్, కృష్ణ మాల్, కుంభం సుకన్య, అన్నీస్ జార్జ్, వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, యస్ నాగరాజు, యస్ కే ఖాదర్ భాషా, సులీప్, రాజబాబు, భూప్ నారాయణ సింగ్, మహేంద్ర పాండే, మోహన్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# "మైన్" డైమండ్ షో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోని ప్రారంభించిన..ప్రతినిధులు




శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పేట డివిజన్ లో గల గంగారాం లో ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ చందానగర్ షోరూములో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ చందానగర్ షోరూములో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా,వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అంది స్తున్నారు. మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో 20 నుండి 24 డిసెంబర్ 2023 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ దీపక్ తెలియజెసారు.ఈ ప్రదర్శనలో భాగంగా, పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై వినియోగదారులు వంద శాతం విలువను పొందవచ్చు, కొత్తగా కొనుగోలు చేసిన డైమండ్ విలువపై 25 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. 22 కారెట్ల పాత బంగారం మార్పిడి పై 0 శాతం తగ్గింపును పొందండి.ధృవీకరించబడిన, బాధ్యతాయుత మూలాల నుండి సేకరించిన వజ్రాలను ఉపయోగించి వజ్రాభరణాలను రూపొందించడంలో నమ్మకం, పారదర్శకత, నాణ్యతకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కట్టుబడి ఉంది. 28 దశల్లో నాణ్యత పరీక్షలను నిర్వహించడం ద్వారా, అత్యుత్తమ నాణ్యత గల వజ్రాభరణాలను అందిస్తుంది. 28-పాయింట్ల నాణ్యత తనిఖీ నిర్వహించిన తర్వాత, ప్రతి ఆభరణం యొక్క స్వచ్ఛతను, అంతర్జాతీయ ప్రమాణాలను నిర్ధారిస్తూ జి ఐఏ, ఐజిఐ ధృవపత్రాలను పొందుతుంది, మలబార్ జీవితకాల నిర్వహణ, ఏడాది పాటు ఉచిత బీమా, బైబ్యాక్ హామీ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తుంది. మిరుమిట్లుగొలిపే వజ్రాభరణాల ప్రకాశాన్ని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచడమే ధ్యేయంగా, ఆభరణం యొక్క మొత్తం బరువు, రాళ్ల బరువు, తయారీ వ్యయాన్ని సూచించే ధరల పట్టిక, ప్రతి ఆభరణంతో పాటు ఉంటుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గురించి, భారత దేశంలో ప్రముఖ, వైవిధ్యభరితమైన భారతీయ వ్యాపార సమ్మేళనం మలబార్ గ్రూప్ యొక్క ఫ్లాగ్ షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, భారత దేశంలోని కేరళ రాష్ట్రంలో 1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, నేడు 12 దేశాల్లో 335కి పైగా షోరూములతో, 14 హోల్ సెల్ యూనిట్లతో పాటు భారతదేశం, కెనడా, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యూకే, యూఎస్ఏ వంటి దేశాల్లో కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు, ఫ్యాక్టరీలతో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉంది. 4.51 బిలియన్ల డాలర్ల వార్షిక టర్నోవర్తో, ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్ల సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది. ఈ కార్యక్రమంలో షోరూం హెడ్ దీపక్ తో పాటు సిబ్బంది, వినియోగదారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ను పొదుపుగా వాడటం మనందరి బాధ్యత

## -జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

ఒంగోలు డిసెంబర్ 20 (తరణం బ్యూరో)విద్యుత్ ను పొదుపుగా వాడటం మనందరి బాధ్యత అని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఒంగోలు నగరంలో నిర్వహించిన విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలులోని సిపిడిసిఎల్ ఎస్.ఈ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రాజధాని సెంటర్, నెల్లూరు బస్టాండ్ సెంటర్, కలెక్టర్ కార్యాలయం మీదుగా చర్చి సెంటర్ వరకు సాగింది. అనంతరం చర్చి సెంటర్ లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నవారు విద్యుత్ పొదుపు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ, విద్యుత్ వినియోగంలో సంప్రదాయేతర ఇంధన వినియోగం పెరగాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష మేరకు 2075 నాటికి మన దేశం కర్బన ఉద్గార రహిత దేశంగా అవతరించాలన్నారు. ఈ లక్ష్య సాధన కోసం మనందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ, ఈ.ఈ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన యువజన క్రీడా ఉత్సవాలు

## అదనపు కలెక్టర్ ఫైజల్



నిర్మల్ డిసెంబర్ 20(తరణం బ్యూరో) వివిధ క్రీడల్లోయువజన విభాగాల విభాగాల తీరుతను తీరు అంబరాన్నంటాయని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజల్ అన్నారుస్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు బుదవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫైజల్ అహ్మద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) హాజరయ్యారు. 15-29 సంవత్సరాల యువతీ యువకులకు గ్రూప్ సాంగ్ గ్రూప్ డాన్స్ సోలో సాంగ్ సోలో డ్యాన్స్ఫోటోగ్రఫీజి పోస్టర్ మేకింగ్స్టోరీ రైటింగ్ ప్రకటన వంటి అంశాలలో పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఆ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందనీ తెలిపారు.కార్యక్రమ అనంతరం న్యాయ నిర్ణేతలు జోసెఫ్ బాపూరావు, ఎలిశెట్టి సుదర్శన్, కడారి రఘునాథ్, నాగరాజు నరసయ్య, ప్రవీణ్, సంపత్, కృష్ణ వర్మ సన్మానించడం జరిగింది. గ్రూప్ సాంగ్ పాటే మా ప్రాణం నిర్మల్, గ్రూప్ డాన్స్ వెన్నెల డాన్స్ అకాడమీ, సోలో సాంగ్ శ్రీకాంత్, సోలో డ్యాన్స్ నిహారిక జిల్లా స్థాయి యువ దినోత్సవాలు ప్రథమ బహుమతిని పొందారు వీరికి బహుమతులను ప్రధానం చేశారు. వీరు రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి రఫిక్ ఖాన్ , జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారిని బి. తిరుమల, పద్మ ఏ సి జిసెక్రటరీ భోజన్న రమణారావు అన్నపూర్ణ జమున శ్రీనివాస్ వినోద్ కళాకారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్




నిర్మల్ డిసెంబర్ 20(తరణం బ్యూరో)రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీ తో పాటు ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. అన్ని జిల్లా కలెక్టర్లతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సి ఇ వో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా అధికారులు పాల్గొన్నారురాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ త్వరలో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# ఓటర్ల జాబితా సవరణ లో నిబంధనల ఉల్లంఘన జరగకూడదు

## -ఎన్నికల పరిశీలకులు పోలా భాస్కర్

ఒంగోలు డిసెంబర్ 20 (తరణం బ్యూరో) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఏ విధమైన నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూసుకోవాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు పోలా భాస్కర్ చెప్పారు. ఈ అంశంపై పరిశీలన నిమిత్తం బుధవారం జిల్లాకు వచ్చిన ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. 18-19 ఏళ్ల వారిని ఓటర్లుగా నమోదు చేయడానికి తీసుకుంటున్న చర్యలు, ఓటర్ల జాబితాలో సవరణలు చేస్తున్న తీరును కలెక్టర్ వివరించగా, పోలా భాస్కర్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్లెయిమ్స్ ను బి.ఎల్.ఓ.లు పరిష్కరిస్తున్న విధానాన్ని ఈ.ఆర్.ఓ.లు నిశితంగా గమనిస్తూ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వీటి పరిష్కార ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను ఏమాత్రం ఉల్లంఘించరాదని ఆయన పునరుద్ఘాటించారు. క్లెయిమ్స్ పరిష్కారంలో నాణ్యత ముఖ్యమని చెప్పారు. ఓటర్ల జాబితా, గుర్తింపు కార్డులలో ఫోటోలు స్పష్టంగా కనిపించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తే ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని చెప్పారు.కాగా, ఓటర్ల జాబితా సవరణ కోసం ప్రతి వారం తమతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి పారదర్శకంగా తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ మరియు ఇతర అధికారులు తెలియజేశారని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీ. కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, ఈ.ఆర్.ఓ.లు, ఏ.ఈ.ఆర్.ఓ.లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతి కుమార్ (వై.ఎస్.ఆర్.సి.పి), స్వరూప్ (టి.డి.పి.), రసూల్ (కాంగ్రెస్), గుర్రం సత్యనారాయణ (బి.జె.పి), రఘురామ్ (సి.పి.ఎం), ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.(జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి కార్యాలయం, ఒంగోలు వారి ద్వారా జారీ)

## జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ ఆధ్వర్యంలో పోలిపల్లి బహిరంగ సభ కు భారీ సంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు



(అనకాపల్లి.డిసెంబర్20, తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో 8 బస్సులు 20 కార్లు 12 వ్యాన్ లు లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అనుబంధ సంస్థ విభాగాల నాయకులు ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ కార్మికులు వివిధ గ్రామాల నుండి ఉత్సాహంగా పాల్గొని అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయము నుండి నాగ జగదీష్ జెండా ఊపి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి నాగ జగదీష్ నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో తెలుగుదేశం పార్టీ జెండాలు పట్టుకొని ఉత్సాహంగా పోలిపల్లికి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ మల్ల గణేష్ బోడి వెంకటరావు కాండ్రేగుల సత్యనారాయణ మామిడి చిన్నారావ్ పిల్లా తారకేశ్వరరావు శ్రీను రాజు, పాలిమేర నాయుడు కొమ్మర్తి నారాయణ విల్లూరి రమణబాబు పెట్ల సత్యనారాయణ బుద్ధ లక్ష్మీ అప్పారావు సారిపల్లి శ్రీనివాసరావు యలమంచిలి బంగార్రాజు పెంటకోట వెంకటరమణ బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సులు







కడప, డిసెంబర్ 20( తరణం ప్రతినిధి ) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి - ఎస్.బాబా ఫక్రుద్దీన్, కడపనగరం ఎర్రముక్కపల్లి లో వున్న గాంధీనగర్ మునిసిపల్ హై స్కూల్ నందు ఉన్న లీగల్ లిటరసీ క్లబ్ ను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు, లీగల్ లిటరసీ క్లబ్ లో ఉన్నటువంటి న్యాయ సంబంధిత పుస్తకములను చదివి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి అని అన్నారు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్నేహపూర్వక స్వభావం మరియు సోదర భావం, దేశభక్తి మొదలగు అంశాలను వివరించారు. రాగింగ్ చేయడం చట్టరీత్యా నేరము, టోల్ ఫ్రీ నెంబర్స్ 108, 100, 1098, 14567, 15100 మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ హై స్కూల్ హెడ్మాస్టర్ శ సత్య సుజాతమ్మ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. 2).చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ విజిట్ మరియు న్యాయ విజ్ఞాన సదస్సు:జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి - ఎస్.బాబా ఫక్రుద్దీన్, కడప నగరం రామాంజనేయ పురం చౌడమ్మ వృద్ధాశ్రమం ను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 ను వివరించారు. సంరక్షణ , భద్రత కల్పించవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించిన అట్టివారు శిక్షార్హులు అని అన్నారు. శిక్షాకాలం గరిష్టంగా మూడు నెలలు జైలు శిక్ష లేదా అపరాధ రుసుము గరిష్టంగా ఐదు వేల రూపాయలు లేదా రెండింటినీ కలిపి విధించ వచ్చును అని అన్నారు. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు అని అన్నారు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు అని అన్నారు. నల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్) పథకం 2016, సీనియర్ సిటిజన్స్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన షాజహాన్ బాషా.



మదనపల్లె డిసెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నందు ప్రభుత్వ సచివాలయం లో మదనపల్లి మాజీ శాసన సభ్యులు తెలుగు దేశం నాయకులు షాజహాన్ భాషా తెలంగాణ స్పీకర్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. బుధవారం పుష్ప గుచ్చం అందించి, దుశ్శాలువ తో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలు అందుకొని పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ జన రంజకంగా పాలన ప్రారంభించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు కట్ట దొరస్వామి నాయుడు పాల్గొన్నారు.

## కరువు ప్రాంత ప్రకటన కోసం కదం తొక్కిన చెన్నూరు రైతన్న

### సాయి నాధుడికి బ్రహ్మరథం పట్టిన చెన్నూరు ప్రజానీకం





కమలాపురం, డిసెంబర్ 20(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గం లో చెన్నూరు మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ కమలాపురం నియోజకవర్గ ప్రజానాయకుడు నిరుపేదల సేవకుడు తెలుగునాడు ప్రజా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో చెన్నూరులో బుధవారం నిర్వహించిన రైతు పోరుబాట ప్రదర్శనకు చెన్నూరు మండల ప్రజానీకం సాయినాథ్ శర్మ కు బ్రహ్మరథం పట్టారు. రైతుల సమస్యల కోసం పోరాడుతున్న సాయినాథ్ శర్మ వెంట వందలాదిమంది రైతులు రైతు కూలీలు కార్మికులు రైతు పక్ష నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా కదిలారు. కమలాపురం నియోజకవర్గం లో ఆరు మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని రైతులు పోరుబాట పట్టకుంటే ఇక రైతులకు న్యాయం జరగదని భావించిన కమలాపురం నియోజకవర్గ ప్రజానాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల వారీగా తెలుగు నాడు ప్రజాసేవ సమితి అనుబంధ సంస్థ తెలుగు నాడు రైతు సేవా సమితి ఆధ్వర్యంలో రైతాంగాన్ని చైతన్య పరిచి కమలాపురం నియోజకవర్గం కరువు నియోజక వర్గం కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ రైతు పోరుబాట చేపట్టారు. చెన్నూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి చెన్నూరు మండల కేంద్రం నుంచి భారీగా తరలివచ్చిన రైతులు రైతు కూలీలు ఉద్దేశించి చెన్నూరు పాత బస్టాండ్ వద్ద సాయినాథ్ శర్మ మాట్లాడారు. కరువుకు నిలయమైన కమలాపురం నియోజకవర్గంలోని రైతుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుండడంతో రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతోందని ఆవేధన వ్యక్తం చేసారు. ఒకప్పుడు పాడిపంటలకు సస్యశ్యామలానికి మరో పేరుగా ప్రసిద్ధిగాంచిన చెన్నూరు మండలం నేడు కేసీ కెనాల్ కు సరైన నీటి సౌకర్యం లేకపోవడంతో భూములు బీడులుగా మారి రైతాంగాన్ని అప్పుల కుంపటిలో నింపుతోందన్నారు. కే సీ కెనాల్ కు ఈ సంవత్సరం కేవలం రెండు నెలలు మాత్రమే నీళ్లు వదిలి డిసెంబర్ పదిహేనవ తేదితో ఆపివేయడం ఎంత మాత్రం సమంజసమని ఆయన ప్రశ్నించారు. అలాగే కొండపేట చెరువుకు నీరు రాకపోవడంతో బోర్లు ఫిల్టర్ ల మీద రైతులు ఆధార పడాల్సి వస్తుందన్నారు. చెన్నూరు పక్కనే పెన్నా నది ప్రవహిస్తున్నప్పటికీ పెన్నా నది నీరు ఒక ఎకరాకు కూడా చేరకపోవడం పాలకుల నిర్లక్ష్యమేనని ఆయన దుయ్యబట్టారు. పెన్నా నది నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని కేసీ కెనాల్ కు సరఫరా చేస్తే రైతులు సంవత్సరానికి రెండు పంటలు పండించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే కొండవీటి చెరువు నిండుతుందన్నారు. వాటర్ గండి వద్ద పెన్నా నదిపై చిన్నతరహా నీటి ఆనకట్ట ఏర్పాటు చేస్తే చెన్నూరు కడప ప్రాంతాలలో భూగర్భ జలాలు బాగా పెరిగి త్రాగునీటికి సాగునీటికి కొరత ఉండదన్నారు. అలాగే చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీ మూత పడిన కారణంగా అక్కడ పనిచేసిన దినసరి వేతన ఉద్యోగులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. 25 సంవత్సరాల 30 సంవత్సరాలు పనిచేసిన దినసరి వేదన ఉద్యోగులకు కేవలం ఇరవై వేల రూపాయలతో సరి పెట్టడం న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. చెన్నూరు రైతాంగానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని సాయినాధ శర్మ ప్రకటించడంతో రైతులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు రైతు సంఘం నాయకులు ప్రసాద్ దస్తగిరి రెడ్డి రామిరెడ్డి కల్లూరు జనార్ధన్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. చెన్నూరు రామాలయం వద్ద నుంచి ప్రారంభమైన రైతు ర్యాలీ తాహాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి అక్కడ వినతి పత్రం సమర్పించారు. చెన్నూరు మండల సాయినాథ్ శర్మ అభిమాన నాయకులు తెలుగు నాడు రైతుసేవా సమితి నాయకులు దోలతాపురం జనార్దన్ రెడ్డి రామనపల్లె శివ రామ్మూర్తి రెడ్డి , రాజారెడ్డి , భాస్కర్ రెడ్డి, చాల్ల మాధవరెడ్డి, బుడ్డాయి పల్లె సుధాకర్ రెడ్డి, రైతు సంఘం నాయకుడు కల్లూరు జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ ఆచారి నాగరాజా , మాజీ సర్పంచ్ సుధాకర్, గౌస్,అడవిచర్ల సర్పంచ్ నారాయణరెడ్డి, రామకృష్ణ యాదవ్ , కృష్ణారెడ్డి, మోయిళ్ల చెరువు కృష్ణారెడ్డి ,శ్రీనివాసరెడ్డి శివరాం రెడ్డి, వివెన్ పల్లె దివాకర్ రెడ్డి,గోపాల్ యాదవ్, నల్ల మేకల రవి, కొమ్మది ప్రతాపే రెడ్డి, బుసిడిపల్లె శివానందరెడ్డి, సికిదిన్నె విజయ్ కుమార్, హరి రామయ్య,తదితరుల కార్యక్రమం నిర్వహించారు

## అంగన్వాడీల భిక్షాటన, ర్యాలీ



రాజంపేట. డిసెంబర్. 20 (తరణం ప్రతినిధి) డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న సమ్మె బుధవారానికి 9వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం అక్కడి నుంచి అగ్నిమాపక కేంద్రం మీదుగా ర్యాలీగా తరలి వెళ్లి దుకాణాల వద్ద భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ ఒక్క అవకాశం అన్నందుకు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకున్న పాపానికి మహిళలు రోడ్లెక్కి భిక్ష ఎత్తుకోవాల్సిన పరిస్థితి ఎదురైందని ఆరోపించారు. ఇన్నిరోజులుగా అంగన్వాడీలు ఇళ్ళు, కుటుంబాలను వదిలి రోడ్లెక్కి నిరసనలు చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చాలని, లేకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నీరసనలో మునిసిపల్ కార్మికులు పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు వాణి,అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, సుజాత, ఈశ్వరమ్మ, శివరంజిని, విజయ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట రామతీర్థంలో శవమై తేలిన తాయపేట బల్లి అఖిల్ తేజ



ఒంటిమిట్ట డిసెంబర్ 20 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్టకు సమీపంలోని రామతీర్థంలో సాయిపేట కు చెందిన బల్లి అఖిల్ తేజ శవమైతేరిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. మృతిని ఒంటిపై గోవింద మాల, పసుపుపచ్చని దస్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఎస్ఐ మధుసూదనరావు ఘటన స్థలానికి చేరుకొని రామతీర్థం నుండి శవాన్ని బయటకి వెలికి తీశారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించారు.హత్యా, ఆత్మహత్యానా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరిన్ని వివరాల కోసం రిమ్స్ కు తరలించారు.దేవుని కడప నుంచి తిరుమలకు పాదయాత్ర వెళ్తున్నారని అంతలో ఇలాంటి ఘోరం జరిగిందని బంధుమిత్రులు లబోదిబో మన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేతన పెంపుకోసం అంగన్వాడీలు ఖాళీ ప్లేట్లతో బిక్షాటన చేస్తూ వినూత్న నిరసన





అన్నమయ్య డిసెంబర్ 20 (తరణం బ్యూరో) అంగన్వాడీల సమ్మె తొమ్మిదో రోజు బిక్షాటన చేస్తూ తెలిపిన నిరసన విజయవంతం అయిందని సీఐటీయూ జిల్లాప్రధాన కార్యదర్శిఎ. రామాంజులు అంగన్వాడీయూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి. భాగ్య లక్ష్మి తెలిపారు.బుధవారం విలేఖరూల సమావేశంలో వారు మాట్లాడుతూ తొమ్మిదవ రోజు సంధర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలో బిక్షాటన చేశామని ,దుకాణాదారులు వ్యాపార సంస్థలు పేద మధ్య తరగతి ప్రజానీకం, వ్యాపారస్తులు తోపుడు బండ్లకు ఉపాధ్యాయులు అన్ని వర్గాల ప్రజలు అంగన్వాడీల బిక్షాటన కార్యక్రమాన్ని ఆదరించి అంగన్వాడీల కు ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన చర్యలకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెకు మద్దతు తెలిపాన్నారు.తెలంగాణ కన్నా అధికవేతనాలిస్తామని అక్క చెల్లెమ్మలు అంటూ మోసం చేసి ఓట్లు వేయించుకుని ఉద్యోగాల తొలగిస్తామంటూ అంగన్వాడీల ను అనాధలను అడుకుఅకనే ఆయన స్థానిక వారిగి చేసిన ఘనత వైసీపీ ప్రభావం ఘనతేనన్నారు ఇవ్వరూ, రిటైర్మెంట్ బెనిఫిట్ పెండింగ్ జీతాలు బిల్లులు ఈలేదని అంగన్వాడీలు ప్రజలకు చెప్పగా కరెంట్ ఛార్జీలు ఆర్టీసి చార్జీలు ఇంటి పన్ను ఆస్తిపన్ను చెత్తపన్ను గ్యాస్ పెట్రోల్ ఢజీల్ వంటి ధరలు అమాంతంగా 300రెట్లుపెంచారని జీతం కదలలేదని అన్ని రకాల సమస్యలను మేము మీతో కలసి వస్తామని ప్రజలు ఆర్థికంగా సహకరించి చెప్పడం విశేషమని త్వరలో ప్రభుత్వం దగి వచ్చి సమ్మె డిమాండ్లు నెరవేర్చకపోతే తీవ్రంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దమ్మ బంగారుపాప ఖాజాబి విజయమ్మ నాగమణి సబీనా ప్రవీణ అరుణ పద్మజ అమ్ములు చంద్రకళ శంకరమ్మ సుమలత భూదేవి హమాలీ నాయకులు మూధవయ్య పాల్గొన్నారు.

21.12_Thur-Tharanam 1-8.qxd 12/20/2023 8:24 PM Page 7



# జిల్లా స్థాయి క్విజ్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ విజయవంతం :




అన్నమయ్య డిసెంబర్ 20 (తరణం బ్యూరో). బుధవారం జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో జరిగిన కౌశల్ 2023 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినఅన్నమయ్య జిల్లా డిఇఓ శ్రీ రామ్ పురుషోత్తం జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతదేశంలో గతంలో ఉన్నటువంటి విజ్ఞానం నుంచి ఆధునిక భారత దేశంలో ఉన్నటువంటి విజ్ఞానానికి మన భారతీయుల యొక్క ప్రస్థానం ఎలా జరిగిందో వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన భారతి రాష్ట్ర సలహాదారులు భారతీయ వైజ్ఞానిక పరంపర గురించి స్వాతంత్ర ఉద్యమంలో భారతీయ శాస్త్రవేత్తలు చేసిన కృషి గురించి తమ ప్రసంగంతో వివరించారు. కౌశల్ 2023 జిల్లాస్థాయి పోటీలలో విజేతలుక్విజ్ పోటీలుప్రథమ : టీ వైష్ణవి టీ మణిదీప్ కే రూప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటూరు నందులూరు మండలంద్వితీయ : సుధా ఎం శశిధర్, బి దీపిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లితృతీయ : కే పూజిత ఎస్ ఖ్యాతి ప్రియపోస్టర్ ప్రజెంటేషన్థీమ్ 1 : ప్రథమ : బి జయశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బసినికొండ, మదనపల్లిద్వితీయ : జి యశ్వంత్ ఎం జె పి సి డబ్ల్యూ ఆర్ స్కూల్తృతీయ : ఎస్ కౌసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ గుర్రంకొండథీమ్ 2 :ప్రథమ : డి గురు చరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టు బి కొత్తకోట మండలంద్వితీయ : కే హాసిని పద్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసిరికొండ మదనపల్లితృతీయ : కె ఆర్ సానియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ చిన్నమండెంనగదు బహుమతులను సాధించారు. ఈ విద్యార్థులు డిసెంబర్ 30వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా డైట్ వైస్ ప్రిన్సిపల్ అజయ్, ప్రభుత్వ ఉన్నత, పాఠశాల హెచ్ఎం నిర్మల, జిల్లా న్యాయ నిర్ణేతలు ఏ కరుణాకర్, హరినాథ, జీనత్ భాను విద్యార్థిని విద్యార్థుల అత్యున్నతకి సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.




# కౌశల్ రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైన మదనపల్లె బసినికోండ హైస్కూల్ విద్యార్థినులు

## గైడ్ టీచర్ ఎం.భాస్కరన్.




మదనపల్లె డిసెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేకరి ) :కౌశల్ జిల్లా స్థాయి క్విజ్ మరియు పోస్టర్ పోటీలలోమదనపల్లె మండలం బసినికోండ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులు ప్రతిభ ను చాటి చెప్పి రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైయ్యారు. బుధవారం డైట్ రాయచోటిలో ఈ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మదనపల్లి డివిజన్ పార్టిసిపెంట్లు డిఈఓ కౌశల్ అన్నమయ్య జిల్లా కార్డినేటర్, డియస్ఓ మరియు అపకాస్ట్ కో ఆర్డినేటర్, అపుస్ మరియు విభా ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో మదనపల్లి మండలం బసినికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బి.జయశ్రీ "గ్రీన్ ఎనర్జీ ఫర్ సస్టైయినబుల్ డెవలప్మెంట్ థీమ్లో కౌశల్ 2023 పోస్టర్ ప్రదర్శనలో జిల్లా స్థాయి మొదటి బహుమతిని పొందింది. మరియు 9వ తరగతి కి చెందిన కె. హాసినిపద్మ కౌశల్ 2023 పోస్టరిన్ "ఇస్రో అండ్ ఇట్స్ అచీవ్మెంట్స్" థీమ్లో బసినికొండ రెండవ బహుమతిని పొందడం జరిగిందని గైడ్ టీచర్ ఎం.భాస్కరన్ తెలిపారు. ఈ నెల 30న విజయవాడ లో రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. కౌశల్ రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో పాల్గొనడం ఇది ఐదవసారి అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు , పద్మవీధి మరియు ఆదిలక్ష్మి మరియు తల్లిదండ్రులు, సిబ్బంది విద్యార్థులను మరియు గైడ్ టీచర్ను అభినందించారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.

## జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు.

మదనపల్లె డిసెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రజాసమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆరోపించారు. ఇంటింటికి జనసేన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో నీరుగట్టువారి పల్లి,రాజానగర్ మొదటి క్రాస్ నందు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో జనసేన-టిడిపి ఉమ్మడి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి జనసేన- టిడిపి సిద్ధాంతాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా గౌతమి హైస్కూల్ ఆనుకొనే పెద్ద డంపింగ్ యార్డ్ ఉండడం చాలా బాధాకరమన్నారు. దీంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. చెత్త పన్ను వసూలు చేస్తున్న ఈ ప్రభుత్వం బడి పక్కనే చెత్త వేయడం అనేది సమంజసం కాదనే విషయం తెలియదా అన్నారు.కేవలం బడి పిల్లలకు కాకుండా చుట్టుపక్కల వీధులకు కూడా కుళ్లిపోయిన చెత్తతో దుర్గంధం వెదజల్లుతున్న పరిస్థితి ఏర్పడింది.ఇదేనా ప్రభుత్వానికి విద్యార్థుల ఆరోగ్యం,ప్రజల ఆరోగ్యంపై ఉండే శ్రద్ధ అని జనసేన పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నామన్నారు. ఇప్పటికైనా పారిశుధ్యంపై ప్రభుత్వం, అధికారులు దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం



అనిత,సుకన్య,కవిత ప్రసన్న మాధవీలత, మమత, జనసైనికులు ధరణి,శివ బహదూర్, శంకర,చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగానికి 62 సంవత్సరాలు...

## రాజకీయాలలో 62 వయసు వరకే!

## చరిత్ర సృష్టించగలవా? వైయస్ జగన్....

ప్రపంచ రాజకీయాలలో ఒక చట్టం, మనదేశంలో రాజకీయాలలో చట్టాలు, చుట్టాలయి ఏడుస్తున్నాయి, భారతదేశం స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి చట్టసభలలో ప్రజాస్వామ్యబద్ధంగా నాయకులుగా ఎవరు చలామణి అవుతున్నారు, ఎవరు ప్రజల్ని పరిపాలిస్తున్నారు అనే విషయాన్ని గమనించినట్లయితే, ఇప్పటికీ రాజకీయాలలో రావడానికి ఆసక్తి ఉన్న ఎంతోమంది భారత దేశంలో నివసించే కొన్ని కులాలు, కొన్ని వర్గాలు, కొన్ని జాతులు, ఇప్పటికీ చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా, ప్రజలకు సేవ చేయాలని తపన ఉన్నా కూడా, చేయలేక కాదు, అవకాశం రాక ఇప్పటికీ వెనకబడిపోయిన పరిస్థితులు ఇప్పటివరకు జరుగుతున్నాయి, దీనికి కారణం, ధనవంతుడైన ఉండొచ్చు, కులాన్ని అడ్డం పెట్టుకుని అయినా ఉండొచ్చు! కానీ వీటిని కట్టడి చేయడానికి ఒక మార్గం, ఒక శక్తి, మంచి ఆలోచన, ముందుచూపు, ధైర్యం, భావితరాలకు మార్గదర్శం వీటికన్నిటికీ ఒకటే పరిష్కార మార్గం? ఒక వ్యక్తి రాజకీయాలలో, వచ్చినప్పుడు ఎమ్మెల్యే లేక ఎంపీ, అయిన తర్వాత, మరలా అతనే అవసరమా! ఇతను తొలి దశలో చేసిన మంచి పనులు నిలిచిపోకుండా ఉండేందుకు రెండోసారి కూడా అవకాశం ఉంటే తప్పు కాదు కదా! ఇదే వ్యక్తి మూడోసారి, నాలుగోసారి ఐదోసారి, 60 సంవత్సరాలు పైబడిన కూడా రాజకీయాన్ని, అంటే? ప్రజా ప్రతినిధిగా నిరంతరంగా ఉండడం అవసరమా? ఇదే పరిస్థితి భారతదేశంలో ఉంది కాబట్టే అవినీతికి!, పేదరికనికి! మనం బాటలు వేసినట్లు అవుతుంది , అందుకే కదా మన భారత దేశంలో పేదరికం విలయతాండమవుతుంది, వీళ్ళ కోసమే కదా, రేషన్ బియ్యం, పెన్షన్, అనేవి ఇస్తూ ఈ ప్రజలను బిక్షగాళ్లాగా చూస్తూ , వీళ్ళతో ఆడుకుంటూమన ప్రజా ప్రతినిధులు బతికేస్తున్నారు, ఈ వ్యవస్థను, మార్చినట్లయితే పేదరికం లేని రాజ్యాన్ని, అందరికీ రాజకీయంగా చట్టసభలలో అందర్నీపంపే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది, ఒక ప్రభుత్వ ఉద్యోగి, చేరే ముందు చదువు, అతను జ్ఞానం, వయసు, అన్ని టెస్టులు చేసి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది, ఎంత తెలివిపరుడైన, 62 సంవత్సరాల వరకే సర్వీస్, తర్వాత రిటైర్మెంట్, ఈ రాజకీయాలలో, వయసు, క్వాలిఫికేషన్, ఎందుకు ఈ



విషయంలో ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు, రాజకీయాలలో మార్పు కానీ చరిత్ర తిరగరాయాలన్న కానీ, ఏదో ఒక నాయకుడు పుట్టే ఉంటాడు, ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఎందుకు కాకూడదు, రాజకీయాలలో 62 సంవత్సరాల వరకే అర్హత అనే చట్టం ఎందుకు తేకూడదు ఈ విషయాన్ని చదువుకున్న ప్రతి ఒక్కరు ఆలోచన , ఈ ఆలోచనను ప్రతి ఒక్కరితో పంచుకోవడం జరుగుతుంది, ఈ వ్యవస్థను పునాదిగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఎందుకు కాకూడదు, (మార్పు)? అంటే ఇలాంటి విషయం కచ్చితంగా పాటించినట్లయితే, మార్పు ఇలాంటి విషయాలలో వెనకడుగు వేయకుండా ఒక ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా, నిర్ణయం తీసుకున్నట్లయితే, 2024 ఎలక్షన్ లో తిరిగి లేని మెజార్టీతో గెలవడం అసాధ్యం కాకపోవచ్చు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొత్త నిర్ణయాలకు నాంది పలకాలని ఆంధ్రప్రదేశ్ చదువుకున్న విద్యార్థుల సంఘం నాయకులుగా, భారతీయ పౌరుడిగా విన్నవించుకుంటున్నాం.- వప్పుతొట్టి రమేష్ బాబు

# వైకుంఠ ఏకాదశి పూజలకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి ఆహ్వానం....



అన్నమయ్యకు డిసెంబర్9 20 (తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజక వర్గం లోని రామాపురం మండలము కుమ్మరపల్లె గ్రామం కంభరాయిని కొండపై వెలసిన శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ మహా విష్ణువు దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి సందర్భంగాఈ నెల 22 నుండి24 వ తేదీవరకు నిర్వహించే పూజలలో పాల్గొనాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ని బండపల్లె, కుమ్మరపల్లె గ్రామాల ప్రజలు ఆహ్వానించారు. 22 వ తేదీన ప్రత్యేక పూజలు, హెూమాలు,23 వ తేదీన శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు,ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు శ్రీ మహా విష్ణువు దర్శనం, విష్ణు సహస్రనామ పారాయణం,విశేష చండీ సప్త సతి హనము,సామూహిక సత్యనారాయణ వ్రతము,హెూమాలు,24 న ఆదివారం శ్రీ దేవి భూదేవి సమేత మహా విష్ణువు కళ్యాణ మహెూత్సవం తదితర కార్య క్రమాలును అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుచున్నామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జనార్దన్ రెడ్డి,జెడ్ పి టిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు ,సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి,ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ లు నాగభూషన్ రెడ్డి, రఘు రామయ్య, ఎంపిటిసి రేఖంనారాయణ, ఉప సర్పంచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బీజేపీ మీడియా ప్యానలిస్ట్ యర్నాగు భాస్కర్ రెడ్డి



గాలివీడు డిసెంబర్20 (తరణం విలేఖరి )అన్నమయ్య జిల్లా బీజేపీ మీడియా ప్యానలిస్ట్ గా రాయచోటి నియోజక వర్గ గాలివీడు మండల వాసి యర్నాగు భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ మీడియా ఇన్చార్జ్ పాతూరి నాగభూషణం ఉత్తర్వులు విడుదల చేసారు. ఈయన విద్యార్థి నాయకుడు గా ఇటీవల వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర పథకాలు, రాష్ట్రానికి కేంద్రసాయంపై ఉపన్యాసాల ద్వారా అవగాహన కల్పనకు కృషిచేసారు. గ్రామస్థాయి నుండి బీజేపీ సిద్ధాంతాలను వివరించి తద్వారా రానున్న ఎన్నికల్లో నరేంద్రమోదీ మూడవసారి ప్రధానమంత్రి కావాలని లక్ష్యంతో కృషిచేస్తున్నారు. నాటి విద్యార్థి ఉద్యమాల పోరుబిడ్డగా యర్రనాగు భాస్కర్ రెడ్డి నేడు బీజేపీ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే ఇటీవల నూతన జిల్లాగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో కరువు మండలంగా పేరొందిన గాలివీడు మండలంలో కీ. శే యర్రనాగు గంగిరెడ్డి, రాణెమ్మ దంపతుల కుమారుడు యర్రనాగు భాస్కర్ రెడ్డి విద్యాభ్యాసంలో రాయచోటి ,గ్రాడ్యువేషన్ విద్య ఉద్యమాల ఊపిరైన మదనపల్లి బీటీ కళాశాలలో 1995 నుండి 1998 మధ్య కాలంలో అభ్యసించడం జరిగింది.విద్యార్థుల సమస్యలపై అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపీ )కళాశాల అధ్యక్షుడిగా మరియు మదనపల్లి పట్టణ ఏబీవీపీ అధ్యక్షుడిగా అలుపెరుగని పోరాటం చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి ని జిల్లా నియోజక వర్గ బీజేపీ నేతలు, బీజేపీ గాలివీడు మండల అధ్యక్షులు గొట్టమిట్ట శ్రీనివాసుల రెడ్డి పలువురు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో ఎన్నో ఆవిష్కరణలకు భూమిక అవుతున్నదన్నారు. దేశంలో అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగియాని,అన్ని రాష్ట్రాల్లో నరేంద్రమోదీ పాలనకు ప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్ మూడు రాష్ట్రాల్లో విజయదుందుభి మ్రోగించిన పార్టీ భారతీయ జనతా పార్టీ..అన్నారు.ఈ పదవి రావడానికి రాష్ట్ర అధ్యక్షరాలు పురంధరేశ్వరి కి,జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్ కి, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలియజేసిన ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం ఓబులేష్



రాజంపేట. డిసెంబర్ .20 (తరణం ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం బుధవారం తొమ్మిదవ రోజు ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన నిరవధిక సమ్మెకు ఎస్టీయూ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు ఓబులేసు, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు చిట్వేల్ రవికుమార్, ఏఐటియుసి నాయకులు ఎమ్మెస్ రాయుడు సికిందర్ లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్ని నిర్బంధాలు సృష్టించిన సమ్మె ఆగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేసినంతవరకు సమ్మె విరమించుకునే ప్రసక్తే లేదన్నారు. 9వ రోజు సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు ప్రభుత్వం తో చర్చలు జరిపిన ఒక కొలిక్కి రాలేదని అన్నారు. సమస్యలను పరిష్కరించకుండానే సమ్మెను విరమించుకోవాలని చెప్పడం దారుణం అన్నారు. వేతనం 26 వేల రూపాయలు, గ్రాడ్యుటి 5 లక్షలు ప్రధానంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమస్య మీద మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేసి గుర్రాలతో తొక్కించుకొని లాటి దెబ్బలు తిని అరెస్టులు అయి తమ వేతనాల కోసం హక్కుల కోసం పోరాడడం జరుగుతుంది అన్నారు.

21.12_Thur-Tharanam 1-8.qxd 12/20/2023 8:24 PM Page 8



# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను... విజయవంతం చేయండి

### -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
### -ఏ.ఎస్.ఎల్. నిర్వహణలో భాగంగా.. కడప నగరంలో సీఎం పర్యటించే పలు ప్రాంతాల్లో ఏర్పాట్ల పరిశీలన



కడప, డిసెంబర్ 20 (కారణం బ్యూరో): ఈ నెల 23, 24, 25వ తేదీల్లో జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.బుధవారం కడప నగరంలోని రిమ్స్ హెలీ ప్యాడ్, ముఖ్యమంత్రి ప్రారంభించనున్న రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సైకియాట్రిక్ హాస్పిటల్, క్యాన్సర్ కేర్ హాస్పిటల్, ఎల్.వి.ప్రసాద్ ఐ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లతో పాటు వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెడ్ లైట్లను.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో మధుసూదన్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం.. ఆధునీకరించిన వైఎస్ఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన భవనాన్ని, ఆర్టీసీ బస్టాండ్ వద్ద నవీనీకరించిన డా. బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, 7 రోడ్స్ సర్కిల్ లను, అక్కడ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఏఎస్ఎల్ నిర్వహణలో భాగంగా కడప విమానాశ్రయం, అటు నుండి బద్వేలుకు వెళ్లారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు!.జగనన్న విదేశీ విద్యా దీవెన తోడ్పాటు

### సివిల్ సర్వీస్ పోటీ పరీక్షలలో విద్యార్థుల కల సాకారం చేసేలా ఆర్థిక చేయూతతో ఆదుకుంటున్న ప్రభుత్వం
### జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్



,అన్నమయ్య డిసెంబరు 20 (:తరణం బ్యూరో) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్యా దీవెన తోడ్పాటు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఒక వరమని జిల్లా కలెక్టర్ గిరిషా పి.ఎస్ తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 2023-24సంవత్సరానికి "జగనన్న విదేశీ విద్యా దీవెన" మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" పథకాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం క్రింద 10మంది విద్యార్థులకు రూ.92.21 లక్షలు మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" క్రింద 6 మంది విద్యార్థులు రూ.6.50 లక్షలు లబ్ది పొందడం జరిగింది.అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చదవగలిగే ప్రతిభ ఉండి కూడా పేదరికం కారణంగా ఆర్థిక పరిస్థితులు అనుకూలించక విదేశి విద్యా సంస్థల్లో చదువుకోవాలన్న కోరిక ఉన్న వారికి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం బాసటగా నిలబడుతూ వారి విదేశీ విద్యకయ్యే పూర్తి ఫీజును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు. అలాగే యూపీఎస్సీ నిర్వహించే అత్యున్నత సివిల్ సర్వీస్ లలో ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రాతినిధ్యం పెంచేందుకు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకం ద్వారా రూ. ఒక లక్ష మరియు రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. విద్యార్థులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలి. విదేశీ విద్య ద్వారా లేదా సివిల్ సర్వీస్ ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకున్న పిదప మన రాష్ట్రాన్ని గుర్తుంచుకొని ఏదో ఒక విధంగా తిరిగి రాష్ట్రానికి మంచి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. ఉన్నతమైన చదువులు చదివేందుకు రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి ఎప్పుడూ తోడుగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారు. అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారు. నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలనే మార్చేశారు. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇంగ్లిషు మీడియంతో పాటు విద్యార్థులకు బై జూస్ ద్వారా భోధన, ట్యాబ్ లను విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్ళాలంటే విద్యతోనే సాధ్యం. దీనిని దృష్టిలో ఉంచుకొని పోటీ ప్రపంచంలో ఎదిగేందుకు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని యువత ముందుకు వెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం క్రింద 10మంది విద్యార్థులకు రూ.92.21 లక్షలు మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" క్రింద 6 మంది విద్యార్థులకు రూ.6.50 లక్షల మెగా చెక్కులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కలెక్టర్ మరియు జేసి అందజేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ జాకీర్‌హుస్సేన్, బీసీ సంక్షేమశాఖ అధికారి సందప్ప, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. విదేశాలలో చదవాలనే కల నెరవేరిందిఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల ఉన్నత చదువులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అండగా ఉండడం చాలా సంతోషంగా ఉంది. ఒక చదువు ద్వారానే మంచి భవిషత్తు ఉంటుంది. అది గమనించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఫీజుల కోసం తల్లితండ్రులు అప్పులు చేసుకునే పరిస్థితి ఉండకూడదని విదేశాలలో చదివే మా లాంటి విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. యూకే లోని యూనివర్సిటీ ఆఫ్ షేఫ్ఫీల్డ్ లో ఎంబీఏ చదువుతున్నాను. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మొదటి రెండు విడతలలో రూ.14 లక్షల 78 వేల ఆర్థిక సహాయం పొందాను. మూడో విడతగా నేడు రూ.6.75 ఆర్థిక సహాయం మంజూరు అయ్యింది. బాగా చదువుకొని మంచి పేరు తీసుకొస్తా. జగనన్న విదేశీ విద్యా దీవెనలో ఆర్థిక సాయం అందజేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు. న్ జాహ్నవి, ప్రశాంత్ నగర్, మదనపల్లివిమాన వీసా చార్జీలు కూడా ప్రభుత్వం చెల్లించిందిమా అబ్బాయి పేరు బి.శశి కుమార్. ఇంజనీరింగ్ మంచి ఉత్తీర్ణతతో పాసయ్యాడు. విదేశాలలో చదవాలని వాడి కోరిక. కాపు కులస్తుడైన నా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. విదేశాలలో చదువుకోడానికి ప్రవేశ పరీక్షలో మా అబ్బాయి ఉత్తీర్ణత పొందాడు. కానీ విదేశీ విద్య ఖర్చులు భరించే స్తోమత లేదు. ప్రతిభ ఉండి చదువుకునే విద్యార్థులకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ప్రస్తుతం మా అబ్బాయి స్కాట్లాండ్లో ఎమ్మెస్ చదువుతున్నాడు. మొదటి రెండు విడతలలో జగనన్న విదేశీ విద్యా దీవెన కింద ప్రభుత్వం ద్వారా రూ.18 లక్షలు ఆర్థిక సహాయం అందింది. విమాన వీసా చార్జీలను కూడా ప్రభుత్వం చెల్లించింది. మూడవ విడతలో నేడు రూ.8.92 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఎలాంటి సిఫారసులు లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా ప్రతిభగల విద్యార్థులను ఆదుకుంటున్న జగనన్న ప్రభుత్వానికి శతకోటి వందనాలు.బి రమణయ్య, తంబళ్లపల్లిసివిల్స్ లో మంచిర్యాంకుతో ఉత్తీర్ణత సాధిస్తాగ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత కుటుంబం మాది. నేను డిగ్రీలో ఉండగా జగనన్న విద్యా దీవెన కింద ఏడాదికి రూ.15వేలు చొప్పున మూడు సంవత్సరాలకు రూ.45వేలు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం పొందాను. ప్రతి ఏడాది మా నాన్నకు రైతు భరోసా ఆర్థిక సాయం అందుతోంది. డిగ్రీ తర్వాత ఉద్యోగం చూసుకోవాలనుకున్నా. సివిల్స్ చదువుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులకు జగనన్న ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిసి ఎంతో సంతోషం కలిగింది. నేను సివిల్స్ చదువుతానని కలలో కూడా కూడా ఊహించలేదు. ప్రిలిమ్స్ పరీక్షకు హాజరు కావడానికి ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసింది. సివిల్స్ లో మంచిర్యాంకుతో ఉత్తీర్ణత సాధిస్తా... మా జగనన్న పేరు నిలబెడతా.

లికే.సాయికుమార్ కుమ్మరపల్లి, చిట్వేల్ మండలంజగనన్న విదేశీ విద్యా దీవెన తోడ్పాటు సివిల్ సర్వీస్ పోటీ పరీక్షలలో విద్యార్థుల కల సాకారం చేసేలా ఆర్థిక చేయూతతో ఆదుకుంటున్న ప్రభుత్వంజిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ రాయచోటి, డిసెంబరు 20 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్యా దీవెన తోడ్పాటు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఒక వరమని జిల్లా కలెక్టర్ గిరిషా పి.ఎస్ తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 2023-24సంవత్సరానికి "జగనన్న విదేశీ విద్యా దీవెన" మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" పథకాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం క్రింద 10మంది విద్యార్థులకు రూ.92.21 లక్షలు మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" క్రింద 6 మంది విద్యార్థులు రూ.6.50 లక్షలు లబ్ది పొందడం జరిగింది.అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చదవగలిగే ప్రతిభ ఉండి కూడా పేదరికం కారణంగా ఆర్థిక పరిస్థితులు అనుకూలించక విదేశి విద్యా సంస్థల్లో చదువుకోవాలన్న కోరిక ఉన్న వారికి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం బాసటగా నిలబడుతూ వారి విదేశీ విద్యకయ్యే పూర్తి ఫీజును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు. అలాగే యూపీఎస్సీ నిర్వహించే అత్యున్నత సివిల్ సర్వీస్ లలో ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రాతినిధ్యం పెంచేందుకు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకం ద్వారా రూ. ఒక లక్ష మరియు రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. విద్యార్థులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలి. విదేశీ విద్య ద్వారా లేదా సివిల్ సర్వీస్ ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకున్న పిదప మన రాష్ట్రాన్ని గుర్తుంచుకొని ఏదో ఒక విధంగా తిరిగి రాష్ట్రానికి మంచి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. ఉన్నతమైన చదువులు చదివేందుకు రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి ఎప్పుడూ తోడుగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారు. అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారు. నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలనే మార్చేశారు. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇంగ్లిషు మీడియంతో పాటు విద్యార్థులకు బై జూస్ ద్వారా భోధన, ట్యాబ్ లను విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్ళాలంటే విద్యతోనే సాధ్యం. దీనిని దృష్టిలో ఉంచుకొని పోటీ ప్రపంచంలో ఎదిగేందుకు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని యువత ముందుకు వెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం క్రింద 10మంది విద్యార్థులకు రూ.92.21 లక్షలు మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" క్రింద 6 మంది విద్యార్థులకు రూ.6.50 లక్షల మెగా చెక్కులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కలెక్టర్ మరియు జేసి అందజేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ జాకీర్‌హుస్సేన్, బీసీ సంక్షేమశాఖ అధికారి సందప్ప, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. విదేశాలలో చదవాలనే కల నెరవేరిందిఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల ఉన్నత చదువులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అండగా ఉండడం చాలా సంతోషంగా ఉంది. ఒక చదువు ద్వారానే మంచి భవిషత్తు ఉంటుంది. అది గమనించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఫీజుల కోసం తల్లితండ్రులు అప్పులు చేసుకునే పరిస్థితి ఉండకూడదని విదేశాలలో చదివే మా లాంటి విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. యూకే లోని యూనివర్సిటీ ఆఫ్ షేఫ్ఫీల్డ్ లో ఎంబీఏ చదువుతున్నాను. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మొదటి రెండు విడతలలో రూ.14 లక్షల 78 వేల ఆర్థిక సహాయం పొందాను. మూడో విడతగా నేడు రూ.6.75 ఆర్థిక సహాయం మంజూరు అయ్యింది. బాగా చదువుకొని మంచి పేరు తీసుకొస్తా. జగనన్న విదేశీ విద్యా దీవెనలో ఆర్థిక సాయం అందజేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు. ఎన్ జాహ్నవి, ప్రశాంత్ నగర్, మదనపల్లివిమాన వీసా చార్జీలు కూడా ప్రభుత్వం చెల్లించిందిమా అబ్బాయి పేరు బి.శశి కుమార్. ఇంజనీరింగ్ మంచి ఉత్తీర్ణతతో పాసయ్యాడు. విదేశాలలో చదవాలని వాడి కోరిక. కాపు కులస్తుడైన నా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. విదేశాలలో చదువుకోడానికి ప్రవేశ పరీక్షలో మా అబ్బాయి ఉత్తీర్ణత పొందాడు. కానీ విదేశీ విద్య ఖర్చులు భరించే స్తోమత లేదు. ప్రతిభ ఉండి చదువుకునే విద్యార్థులకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ప్రస్తుతం మా అబ్బాయి స్కాట్లాండ్లో ఎమ్మెస్ చదువుతున్నాడు. మొదటి రెండు విడతలలో జగనన్న విదేశీ విద్యా దీవెన కింద ప్రభుత్వం ద్వారా రూ.18 లక్షలు ఆర్థిక సహాయం అందింది. విమాన వీసా చార్జీలను కూడా ప్రభుత్వం చెల్లించింది. మూడవ విడతలో నేడు రూ.8.92 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఎలాంటి సిఫారసులు లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా ప్రతిభగల విద్యార్థులను ఆదుకుంటున్న జగనన్న ప్రభుత్వానికి శతకోటి వందనాలు.బి రమణయ్య, తంబళ్లపల్లిసివిల్స్ లో మంచిర్యాంకుతో ఉత్తీర్ణత సాధిస్తాగ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత కుటుంబం మాది. నేను డిగ్రీలో ఉండగా జగనన్న విద్యా దీవెన కింద ఏడాదికి రూ.15వేలు చొప్పున మూడు సంవత్సరాలకు రూ.45వేలు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం పొందాను. ప్రతి ఏడాది మా నాన్నకు రైతు భరోసా ఆర్థిక సాయం అందుతోంది. డిగ్రీ తర్వాత ఉద్యోగం చూసుకోవాలనుకున్నా. సివిల్స్ చదువుకోవాలని ఆసక్తి ఉన్న విద్యార్థులకు జగనన్న ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిసి ఎంతో సంతోషం కలిగింది. నేను సివిల్స్ చదువుతానని కలలో కూడా కూడా ఊహించలేదు. ప్రిలిమ్స్ పరీక్షకు హాజరు కావడానికి ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసింది. సివిల్స్ లో మంచిర్యాంకుతో ఉత్తీర్ణత సాధిస్తా... మా జగనన్న పేరు నిలబెడతా.లికే.సాయికుమార్ కుమ్మరపల్లి, చిట్వేలి.

# ఆడుదాం- ఆంధ్ర క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

### డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు
### జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్






అన్నమయ్య డిసెంబర్ 20( తరణం బ్యూరో)ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులకు సూచించారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగాహాఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు సంబంధించి ఇప్పటికే క్రీడా సామాగ్రి అన్ని మండలాలలోని సచివాలయాలకు పంపడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా గ్రౌండ్ ప్రిపరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు.ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు స్వయంగా మైదానాలను పరిశీలించాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి ఆటకు సంబంధించి కనీసం రెండు జట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 26 వ తేదీన ప్రారంభించే కార్యక్రమానికి సంసిద్ధత కోసం 25న మండల స్థాయి,మున్సిపాలిటీ స్థాయిలో సంబంధిత సిబ్బంది అందరితో సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్లు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు ప్రేక్షకులను మరియు క్రీడాకారులను సమన్వయం చేసి ఎటువంటి సమస్యలుహొతలెత్తకుండా చూడాలన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేలా, మారుతున్న జీవన శైలిలోని ఒత్తిడిలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖో ఖో క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 15 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి కలవారు పోటీలలో పాల్గొనవచ్చునన్నారు.గ్రామ స్థాయిలో పాల్గొని గెలిచిన వారికి మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. కావున అన్నమయ్య జిల్లాలోని క్రీడాకారులందరూ ఈ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను వేస్తే చర్యలు తప్పవు

### ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి



సిద్ధవటం డిసెంబర్ 20 (తరణం విలేఖరి) లంకమల అభయారణ్యంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జరిమానా కూడా విధిస్తామని సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం అటవీశాఖ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నిత్యపూజ స్వామి దేవస్థానంలో దర్శనానికి వచ్చే భక్తులు ప్లాస్టిక్ కవర్లను వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలేస్తున్నారని ప్లాస్టిక్ కవర్లను వదిలేయడం వలన అడవి జంతువులు వాటిని తిని మృత్యువాత పడుతున్నాయని వాటిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించామని ఎవరైనా నిబంధనలను ఉ ల్లంగించి ప్లాస్టిక్ కవర్లను అటవీ ప్రాంతంలో వేస్తే అటువంటి వారికి జరిమానా విధిస్తామని తెలియజేశారు అలాగే సిద్ధవటం బద్వేల్ రహదారులలో వాహనదారులు వ్యర్థ పదార్థాలను వేస్తున్నారని అలా చేయడం నేరమని తెలిపారు అటవీ ప్రాంతంలో జంతువులు రోడ్డు దాటడం జరుగుతుందని ద్విచక్ర వాహనదారులు ఆటోవాహనాలను అతివేగంగా వాహనాలు నడపరాదని వేగాన్ని తగ్గించి వేలాలన్నారు వేగంగా వెళ్లడం వలన జంతువులు మృత్యువాత పడే ప్రమాదం ఉందని ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు అటవీ సిబ్బంది పాల్గొన్నారు

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.